# రాష్ట్ర గవర్నర్ నజీర్ నుండి పురస్కారం అందుకున్న జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మే 8, ప్రభాతవార్త** 2023 – 24, 2024 – 25 సంవత్సరాలలో ఇండియన్ రెడ్ క్రాస్ ద్వారా పలు కార్యక్రమాలు నిర్వ హించి విశిష్ట సేవలు అందించి నందుకు గాను. విజయవాడ రాజభవన్ లోని దర్బార్ హాల్లో జరిగిన కార్యక్రమంలో గురువారం గవర్నర్ అబ్దుల్ నజీర్ నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు పురస్కారం అందజేశారు. రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ నుండి పురస్కారం నెల్లూరు లెక్టర్ ఒ.ఆనంద్ అందుకున్నారు.

## టిడ్కో చైర్మన్ వేములపాటి ని కలిసిన గునుకుల దంపతులు



**నెల్లూరి, మే 8 ప్రభాతవార్త విద్య** ఏపీ టిడ్కో చైర్మన్, జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ ని గురువారం హైద్రాబాద్ లోని ఆయన నివాసంలో నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల ఆయన సతీమణి విజయలక్ష్మీ లు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వేములపాటి గత కొన్ని రోజులుగా అస్వస్థత తో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా గునుకుల దంపతులు ఆయన్ని కలిసి యోగ క్షేమాలుఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పుటి నుంచి అత్యున్నత పాలన అందించాలని ఉద్దేశంతో తనకు అప్పగించిన టిడ్కో ఇల్లు పర్యవేక్షణ నిమిత్తం,పార్టీ కార్యక్రమాల నిమిత్తం నిరంతరం తిరుగుతూ కొంత అస్వస్థత లోనై కొద్ది రోజుల నుంచి ఇంటి దగ్గర రెస్ట్ తీసుకుంటున్నప్పటికీ పార్టీ కార్యక్రమాలు తగ్గ నివ్వకుండా దిశానిర్దేశం చేస్తున్న వేములపాటి అజయ్ త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రం లోకి రావాలని వారి సేవలను జనసేన పార్టీకి ప్రజలకు అందించాలని కోరుకున్నారు. అలాగే అజయ్ సూచనలతో జిల్లావ్యాప్తంగా డొక్కా శీతమ్మ పేరున మొదటిగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యం లో మరిన్ని చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

## ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా రిసర్వే పూర్తి చేయండి - జేసీ కార్తీక్



**నెల్లూరు కలెక్టరేట్, మే 8, ప్రభాతవార్త** రెవిన్యూ సేవలను ప్రజలకు అందించే క్రమంలో జవాబు దారీతనం ఉండాలని అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ సూచించారు. గురువారం తిక్కన ప్రాంగణంలో రీ సర్వే, డిజిటలైజేషన్, నోషనల్ ఖాతాలు, నీటి తీరువా పన్ను వసూలు, సిటిజన్ సర్వీసెస్ తదితర రెవిన్యూ సంబంధిత విషయాలపై నెల్లూరు డివిజన్ తహసిల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రీసర్వే ఎటువంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా రెవిన్యూ రికార్డులన్నింటినీ డిజిటలైజేషన్ చేసే ప్రక్రియ సజావుగా జరిగేలా ముందుగా రెవిన్యూ కార్యాలయాల్లో అందుబాటులో ఉన్న రికార్డుల జాబితా తయారు చేయాలన్నారు. నోషనల్ ఖాతాలను సాధారణ ఖాతాలుగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రైతుల వద్ద నుండి నీటి తీరువా పన్నును వసూలు చేయాలని, పన్ను చెల్లించకపోతే ఆయకట్టు విస్తీర్ణ కొలతల్లో తేడాలు వచ్చే అవకాశం ఉందని రైతులకు అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే వివిధ రకాల పౌర సేవలకు సంబంధించి ఆయా లబ్ధిదారులకు నేరుగా ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజాభిప్రాయం సేకరిస్తున్నారన్నారు. అలాగే పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంలో ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో ఉదయభాస్కరరావు, ఆర్డిఓ అనూష, సర్వే ఎడి నాగశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చర్యలు చేపట్టండి

-కమిషనర్ వై.ఓ. నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మే 8, ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో వేసవికాలం దృష్ట్యా తాగునీటి సరఫరా సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ వై.ఓ నందన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 30 వ డివిజన్ వైయస్సార్ నగర్, మల్లయ్య గుంట, కేంద్రీయ విద్యాలయం, జర్నలిస్టు కాలనీ ప్రాంతాలలో కమిషనర్ గురువారం పర్యటించారు. స్థానిక ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకొని తాగునీటికి సంబంధించిన సమస్యలను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్ని డివిజన్లలో తాగునీటి చేతి బోర్ల పనితీరును పరిశీలించి, అవసరమైన వాటికి రిపేర్లు చేయించాలని సూచించారు. చేతి బోర్ల మరమ్మతులకు అవసరమైన స్పేర్ పార్ట్స్, అదనపు సిబ్బందిని నియమించుకుని యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. చేతి బోర్లు అవసరం లేని ప్రాంతాలలో వాటిని పూర్తిగా తొలగించాలని తెలిపారు. అన్ని ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు వాటి కెపాసిటీకి తగినట్లుగా నిండేలా చర్యలు తీసుకొని, అనంతరం తాగునీటి సరఫరా చేపట్టాలని సూచించారు. వైయస్సార్ నగర్ పరిధిలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న కారణంగా తాగునీటి ట్యాంకర్ల సరఫరా ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. మల్లయ్య గుంట ప్రాంతంలో నూతనంగా రోడ్లు, డ్రైన్ కాలువల నిర్మాణాలకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు చెప్పారు. అదేవిధంగా డివిజన్ వ్యాప్తంగా ఉన్న పార్కులు, ఇతర కార్పొరేషన్ స్థలాలకు నేమ్ బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక 37వ డివిజన్ క్రాంతి నగర్ ప్రాంతంలో మాజీ మేయర్ భానుశ్రీ తో కలిసి కమిషనర్ వివిధ ప్రాంతాలలో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను పర్యవేక్షించారు. డివిజన్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న పబ్లిక్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం 17వ డివిజన్ ఆకుతోట ప్రాంతంలోని డి.ఎస్.కే గార్డెన్స్ తదితర ప్రాంతాలలో కమిషనర్ పర్యటించి ఖాళీ స్థలాలను, పారిశుధ్య నిర్వహణ పనులను చూశారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో మేజర్, మైనర్ డ్రైన్ కాలువల నిర్మాణం పనులను వేగవంతం చేయాలని, వాటి నిర్మాణ పురోగతిని ఎప్పటికప్పుడు నివేదించాలని సూచించారు. నగరవ్యాప్తంగా ఉన్న అన్ని పార్కులలో పచ్చదనం, పర్యావరణానికి ఇబ్బంది లేకుండా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పబ్లిక్ తాగునీటి కుళాయిల ద్వారా నీటి వృధా కాకుండా అన్ని డివిజన్లలో పర్యవేక్షించాలని, అవసరం లేని ప్రాంతాలలోని పబ్లిక్ ట్యాప్లను తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు శేషగిరిరావు, ఏ.ఈ అర్పిత తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త



## కండలేరులో 44.760 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, మే8 ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జళాశయంలో గురువారం ఉదయం నాటికి జళాశయంలో44.760 టీయంసీల నిటిమట్టం నమెదు అయినట్లు కండలేరు ఎఇ తిరుమలయ్య తెలిపారు. జళాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 975 క్యూసెక్కులు, లో లేవల్ స్ల్యూయిస్ ద్వారా 60 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 60 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1095 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

# జొన్నవాడ కామాక్షితాయి బ్రహ్మోత్సవ కరపత్రాలు విడుదల చేసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

- అధికారులతో ఎమ్మెల్యే సమన్వయ సమావేశం
- ఈనెల 17 నుండి బ్రహ్మోత్సవాలు





**బుచ్చి మే 8 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడ లోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాల సమన్వయ కమీటి సమావేశం గురువారం జొన్నవాడ అతిధి గృహంలో జరిగింది. ఈ నెల 17 నుండి 27 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపద్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నెల్లూరు ఆర్డిఒ అనూషా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్ని శాఖల అధికారులతో బ్రహోత్సవాల ఏర్పాట్లు పై చర్చించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా చూడాలని ఆమె అధికారులకు సూచించారు. పూర్తి స్దాయిలో పరిశుభ్రంగా ఉండేలాగా చూడాలని అన్నారు. తెప్పోత్సవానికి కట్టులు వేసేందుకు ప్రోక్లేన్లను విపిఆర్ పౌండేషన్ ద్వారా పంపించను న్నట్లు ఆమె తెలిపారు. వాహన చోదకులు ఇబ్బందు లు పడకుండా ఆర్అండ్ బి అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ బందో బస్తు గట్టిగా ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్‌కి అంతరాయం కలగకుండా చూడాలని చెప్పారు. ప్రధానంగా మంచినీటి వ్యవస్ద ను పూర్తి స్దాయిలో పర్యవేక్షించాలని ఆమె ఎంపిడిఒ శ్రీహరికి సూచించారు. ఎక్సైజ్ శాఖ మద్యం అమ్మకాలు తగ్గించాలని సూచించారు. జొన్నవాడ వైపు నుండి నెల్లూరుకి ఆర్టీసి బస్సులు నడపాలని ఆమె సూచించారు. అలాగే అంబులెన్స్‌లు 2 సిద్దంగా ఉండాలని, వీలైనంత మెడికల్ క్యాంపులు పెట్టాలని సూచించారు. భక్తులతో సున్నితంగా మాట్లాడాలని సూచించారు.

- బ్రహోత్మవాలు విజయవంతం చేసేందుకు సేవా కమీటిని అడిగిందే తడువుగా వేసిన దేవాదాయశాక మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీమల్లికార్జున స్వామి, కామాక్షితాయి బ్రహ్మోత్సవాలు విజయవంతం అయ్యేందుకు అన్ని శాఖల అధికారులు, జొన్నవాడ గ్రామ పంచాయితీ సర్పంచ్ పెంచలయ్య, పంచాయితీ అధికారులు పూర్తి స్దాయిలో కృషి చేయాలని ఆమె సూచించారు. అనంతరం సేవ కమీటి సభ్యులు తిరువూరు అశోక్‌రెడ్డి మాట్లాడుతు ఉత్సవ కమీటి సభ్యులుగా మమ్మల్ని ఎంపిక చేసినందుకు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ ఆళ్ళ శ్రీనివాసులురెడ్డి, ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి, తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ శ్రీహరి, ట్రాన్స్ డిఇ రమేష్ చౌదరి, ఏడి సతీష్‌కుమార్, పెన్నాడెల్టా ప్రాజక్టు చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, ఎక్సైజ్ సిఐ కిషోర్, సిఐ శ్రీనివాసులురెడ్డి, ఎస్ఐ సంతోష్‌రెడ్డి, పంచాయితీ సెక్రటరీ కావేరి, సేవా కమీటి సభ్యులు తిరువూరు అశోక్‌రెడ్డి, కనపర్తి నాగేంద్ర, తిరువాయిపాటి నంద కుమార్, ముంగర సుధాకర్, శ్రీశైల శశిశేఖర్‌శర్మ, పాలూరు చాముండేశ్వరీ, కొల్లపూడి శారద, పెన్నతూరు సుమలత, గంద్రకోట రమాదేవి, జొన్నలగడ్డ వరలక్ష్మీ, ఇమ్మడిశెట్టి సౌజన్యలక్ష్మీ, నాయకులు పురణి హరినాద్, అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులున్నారు.

# పెళ్ళి కోడుకుగా ముస్తాబై కోనకు పల్లకీలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుడు

- స్వామి వెంట కాలినడకన కోనకు వేలాదిమంది భక్తులు
- బోయిల గోవింద నామస్మరణలతో కాలినడకన కోనకు
- కోనలో బ్రహ్మోత్సవాల శోభ
- ఆలయ ముఖద్వారం వద్ద స్వాగతం పలికిన అర్చకులు



**పెంచలకోన (రాపూరు), మే 8, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారు బ్రహ్మోత్సవాలకు పెళ్ళి కోడుకుగా ముస్తాబై ఉభయ నాంచారులతో కలిసి గురువారం గోనుపల్లి గ్రామం నుండి పెంచలకోనకు పల్లకీలో బయలుదేరి వెల్లారు. ఈ సందర్భంగా గోనుపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకోంది.

- బ్రహ్మోత్సవాలకు ఉభయ దేవేరులతో పల్లకిలో కోనకు బయలుదేరిన స్వామి వారికి గోనుపల్లి గ్రామస్తులు వారి నివాసాల ముందు బాగాన పందిళ్ళు ఏర్పాటు చేసి స్వాగతం పలికి మొక్కులు చెల్లించారు. స్వామి వారు గ్రామ గిరిజన కాలనీ వద్దకు చేరుకోగానే గిరిజనులు వారి సాంప్రదాయం ప్రకారం ఇంటి అల్లుడైన పెంచల స్వామికి గిరిజన సాంప్రదాయం ప్రకారం పుట్టతేనే, ఇంజేటి గడ్డలు, ఇతర దుంపలు, అరినార మొలతాడు వంటి వాటిని నైవేద్యంగా సమర్పించారు. అక్కడి నుండి బయలు దేరిన స్వామి వారు గొల్లబోయిన స్వామి వారి ఆలయం వద్దకు చేరుకోగానే గొల్లబోయిన స్వామి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తోలి దర్శనం గొల్లబోయిన స్వామి వారికి ఇచ్చారు. అక్కడి నుండి సుమారు 6 కిలోమీటర్ల మేర స్వామి వారిని బోయిలు గోవింద నామస్మరణలతో పల్లకీలో మోసుకుంటూ కోనకు చేరుకున్నారు. కోనలోని స్వామి వారి ముఖద్వారం వద్దకు స్వామి వారు చెరుకున్నంతనే అర్చక స్వాములు అక్కడికి చేరుకొని స్వామి వారికి పూజలు నిర్వహించి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఆలయ డిప్యూటీ కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, గోనుపల్లి సర్పంచ్ గోతాటి నారాయణమ్మ, సేవా కమిటీ సభ్యులు రంగినేని వెంకటరమణయ్య, పీర్ల సోమయ్య, బొట్టా హజరత్ నాయుడు, తోట క్రిష్ణయ్య, శ్రీశైలం భార్గవ రామ్, కిన్నెర నరసింహా రావు, పెమ్మసాని సుగుణమ్మ, మోమిడి నరసింహులు, బోగులు బాస్కర రెడ్డి, బోతల శివ నాగేశ్వర రావు, దాసరి బాస్కర నాయుడు, యం.నవక్రిష్ణ చౌదరి, ఈతముక్కల యోగేశ్వర రావు తదితరులు వున్నారు.



- **స్వామి వెంట కాలినడకన వేలాదిమంది భక్తులు కోనకు** బ్రహ్మోత్సవాలకు కాలినడకన పల్లకీలో కోనకు బయలుదేరిన శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి ఎంట ఈ పర్యయం గతంలో ఎన్నడూ లేని విధంగా వేలాధి మంది భక్తులు గోవింద నామస్మరణలు చేసుకుంటూ కాలినడకన కోనకు చేరుకున్నారు. ఈ నిర్వహించిన కోలాటం, చెక్క భజన కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

# మహిళలు స్వయం శక్తితో ఎదగాలి : ఎమ్మెల్యే



**విం‌జమూరు, మే 8, ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గంలో మహిళలు స్వయం శక్తితో తన జీవనోపాధిని పెంపొందించుకొని సమాజంలో ఎదగాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. గురువారం వింజమూరులోని స్వశక్తి భవన్లో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకుని స్వశక్తితో జీవించాలన్నారు. ఈ శిక్షనను చక్కగా నేర్చుకొని తమ కాళ్లపై నిలబడాలన్నారు. చక్కగా నేర్చుకుంటే జీవితాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించుకోవచ్చున్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతానికి సంబంధించి టెక్స్‌టైల్ ఫ్యాక్టరీని మంజూరు చేయించే ప్రయత్నం చేస్తానన్నారు. అప్పుడు మీ అందరూ ఉపాధి పొందే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. గతంలో ఈ ప్రాంతానికి సేవ చేయాలనే ఉద్దేశంతో అమెరికా నుండి సొంత గడ్డపై కాలు మోపానని అప్పటి నుంచి కాకర్ల చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి అనేక విధాలుగా ఈ ప్రాంత ప్రజలను ఆదుకున్నానన్నారు. ఆరోగ్య సంజీవిని రథం పెళ్లి కానుక రైతులకు స్ప్రే పంపులు అన్నా క్యాంటీన్ తదితర పథకాలను అమలు చేస్తూ ప్రజలకు దగ్గరగా ఉండాలని ట్రస్టును ఏర్పాటు చేశానన్నారు. కాబట్టి మీరంతా ఈ శిక్షణా కాలాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. ఎంపీడీఓ కే.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణా కేంద్రానికి 140 మంది లక్ష్యం కాగా ప్రస్తుతం వంద మంది మ్యాపింగ్ చేశామన్నారు. మిగిలిన వారు ఒకటి రెండు రోజుల్లో మ్యాపింగ్ చేస్తామని తెలిపారు. 90 రోజుల్లో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని అప్పటికి 75శాతం హాజరు ఉండాలన్నారు. రెండు బృందాలుగా ఉదయం సాయంత్రం శిక్షణ ఉంటుందన్నారు. ఉదయం 70మంది మధ్యాహ్నం 70 మంది రెండు బ్యాచ్‌లుగా శిక్షణ పొందుతారన్నారు. ఒక్కొక్క బ్యాచ్‌కి ఒక్కొక్కరికి రెండు సార్లు హాజు తీయబడుతుందన్నారు .ఈ హాజరు కూడా బయోమెట్రిక్ పద్ధతిలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ట్రైనింగ్ కోఆర్డినేటర్‌గా పద్మ, ట్రైనర్‌గా భారతి, ఆపరేటర్‌గా రజనీలు వ్యవహరిస్తారన్నారు. కావున మహిళలు ఈ శిక్షనను అత్యంత ఉత్సాహంతో నేర్చుకుని తమ కుటుంబానికి ఆసరాగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నేతలు మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, పట్టణ అధ్యక్షులు కోదూరు నాగిరెడ్డి, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ కన్వీనర్ గూడా నర్సా రెడ్డి, ఎమ్మెస్ నాయుడు, పి.మాల్యాద్రి, జి.సుదర్శన్‌రెడ్డి, వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, మాజీ సొసైటీ ఛైర్మన్ జూపల్లి రాజారావు, జి.రామ్మోహన్‌నాయుడు, చిలకల వెంకట రెడ్డి, షేక్ షరీఫ్, బండారు సత్యనారాయణ, డి.శ్రీనివాసులు రెడ్డి, శ్రీనివాసులు, నీలం పెరుమాళ్ళ, కదిరి వెంకటరంగారావు, కొండపల్లి వెంకటేశ్వర నాయు డు, ఇతర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, వెలుగు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆత్మవిశ్వాసమే విజయానికి సోపానం

- వీపీఆర్ ఫౌండేషన్‌చే విక్రమ సింహపురి యూనివర్సిటీ అభివృద్ధి పనులకు రూ.15లక్షల ఆర్థిక సహాయం
- క్రీడలలో రాణించాలంటే కేవలం శారీరక శక్తి మాత్రమే కాదు, సహనం, తోటి ఆటగాళ్లను కలుపుకుపోయే నాయకత్వ లక్షణాలు అవసరం
- క్రమశిక్షణ, కష్టపడేతత్వం ఉన్న వారే విజేతలవుతారు - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి







**నెల్లూరు, మే 8, ప్రభాతవార్త** క్రమశిక్షణ, కష్టపడేతత్వం ఉన్న వారే విజేతలవుతారన్నారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఇంటర్ యూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ పోటీలకు సంబంధించి విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పాల్గొని ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలలో రాణించాలంటే కేవలం శారీరక శక్తి మాత్రమే కాదు, సహనం, తోటి ఆటగాళ్లను కలుపుకుపోయే నాయకత్వం లక్షణాలు చాలా అవసరమన్నారు. విజేతలుగా ట్రోఫీలు అందుకున్న క్రీడాకారుల ప్రతిభ, అంకితభావానికి దక్కిన గుర్తింపు అని అభివర్ణించారు. కోచ్‌ల మార్గదర్శకత్వం తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు అలుపెరగని క్రీడాకారుల సాధనే గెలుపు అనే లక్ష్యాన్ని చేరువ చేసిందన్నారు. క్రీడలైన మరే ఇతర రంగమైనా విజయం సాధించాలంటే క్రమశిక్షణ, కష్టపడే తత్వంతో పాటు గెలవగలం అన్న ఆత్మ విశ్వాసం చాలా అవసరమన్నారు. ఆటలో గెలుపోటములు సహజమన్నారు. ఓటమిని కూడా గౌరవంగా స్వీకరించడమే క్రీడా స్ఫూర్తికి నిదర్శనమన్నారు. విక్రమసింహపురి యూనివర్సిటీ అభివృద్ధి పనుల కోసం వీపీఆర్ ఫౌండేషన్ తరుపున ఎమ్మెల్యే వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి రూ.15 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వాసవీ మాత జయంతి వేడుకలు



**సంగం మే 8 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని మెయిన్ బజారులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి జయంతి వేడుకలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని వివిధ పరిమళ పుష్పాలతో అలంకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు.

## జొన్నవాడ కామాక్షితాయి హుండి లెక్కింపు



**బుచ్చి మే 8 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన జొన్నవాడ కామాక్షి తాయి ఆలయం హుండి లెక్కింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వ హించారు. దేవస్దాన కార్యనిర్వహణాధికారి సమీక్షంలో ఈ హుండి లెక్కింపు నిర్వహించారు. 26.3.2025 నుండి 8.5.2025 వరకు 44 రోజులకు శ్రీవార్ల ప్రధాన ఆలయ హుండిల ద్వారా ఆదాయం 19,26,806 భక్తుల ద్వారా శ్రీ వార్ల హుండికి ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో దేవస్దానం సహాయ కమీషనర్ ,కార్య నిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ ఆళ్ళ శ్రీనివాసులురెడ్డి, స్దానిక ఏపిజి బ్యాంకు అధికారులు, ఆలయ సిబ్బంది, విద్యాసాగర్‌కృష్ణ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రిటైర్డ్ ఉద్యోగులు రెవిన్యూ అధికారులు, పోలీసు అధికారులు భక్తులు పాల్గోన్నారు.

## తలసేమియా బాధిత చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపుదాం : రెడ్‌క్రాస్ బాధ్యులు




**కావలి, మే 8 ప్రభాతవార్త** తలసేమియా బాధితులకు ఆశాకిరణం రెడ్‌క్రాస్ తలసేమియా కేంద్రమని కావలి రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. గురువారం రెడ్‌క్రాస్ తలసేమియా డేకేర్ సెంటర్‌లో ప్రపంచ తలసేమియా దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దాతల సహకారంతో అత్యంత నాణ్యమైన సేవలు అందించే తలసేమియా ఆసుపత్రి ఏర్పాటుచేశామన్నారు. తలసేమియా చిన్నారులకు ప్రతి రెండు, మూడు వారాలకు ఒకసారి రక్తం ఎక్కించడంతోపాటు ఉచితంగా మందులు, పౌష్టికాహారం అందచేస్తున్నామన్నారు. పలు ప్రైవేటు ఆసుపత్రుల సహకారంతో ఈ సేవలు అందిస్తున్నామన్నారు. వైద్యఆరోగ్యశాఖ సహకారంతో రక్తంలేమితో ఉన్నపిల్లలను గుర్తించి వారికి తలసేమియా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. తలసేమియా బాధితులకు వారి తల్లిదండ్రులకు కావలి రెడ్‌క్రాస్ ఎల్లవుడూ అండగా ఉంటుందన్నారు. తలసేమియా బాధిత చిన్నారులకు ఆటలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. కావలి రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యురాలు, న్యాయవాది గొట్టిపాటి మనోరమ చిన్నారులను షాపింగ్‌మాల్‌కు తీసుకువెళ్లి వారు కోరిన రెడీమేడ్ దుస్తులను కొనిచ్చారు. రెడ్‌క్రాస్ తలసేమియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శ్రీరాంమనోహర్‌బాబు, డాక్టర్ పాములూరు శ్రీధర్, డాక్టర్ రమ్య, బాధిత చిన్నారుల తలిదండ్రులకు అవగాహన కల్పించారు. చిన్నారులకు, తల్లిదండ్రులకు బహుమతులు, దుస్తుల కిట్లను పంపిణి చేశారు. రెడ్‌క్రాస్ ప్రతినిధులు, దాతలు, టీమ్‌సేవియర్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందించిన అధికారులు

### గ్రామంలో పారిశుధ్య చర్యలు





**దగదర్తి, మే 8, ప్రభాతవార్త** దగదర్తి మండల ప్రాంతమైన సున్నపట్టి గ్రామంలో పేరుకుపోయి ఉన్న చెత్తని వార్త పత్రిక ద్వారా వారి సమస్య చెప్పుకోగా స్పందించిన సున్నబట్టి సర్పంచ్ ఎం.అశోక్, అధికారులు స్పందించి చెత్త, మురుగు లేకుండా శుభ్రం చేయించారు. దీంతో సున్నబట్టి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఇండియా, పాకిస్థాన్ యుద్ధం వస్తే అప్రమత్తంగా ఉండాలి

### - రూరల్ డీఎస్పీ సూచన



తోటపల్లిగూడూరు, మే 8, ప్రభాత వార్త ప్రస్తుతం దేశంలో జరుగుతున్న పరిణామాలు దృష్టిలో పెట్టుకుని ఒక వేళ ఇండియా పాకిస్థాన్ కు యుద్ధం వస్తే తమపై దాడులు చేస్తే ఎలా తిప్పి కొట్టాలి అనే దానిపై తీర ప్రాంత గ్రామాల ప్రజలకు సెల్ సిబ్బందికి గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పవర్ జనరేట్ చేసే సెల్ పవర్ ప్లాంట్ సమీపంలో సెల్ సిబ్బందితో, తీర ప్రాంత గ్రామాల ప్రజలకు యుద్ద సమయంలో సముద్ర మార్గం ద్వారా వచ్చి పవర్ ప్లాంట్‌పై దాడి చేస్తే దానిని గట్టిగా ఎదుర్కొని పవర్ ప్లాంట్‌ను అలాగే తీర ప్రాంత గ్రామాలను ఎలా కాపాడుకోవాలో డ్రోన్ ఎగరవేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో ఇండియా , పాకిస్థాన్‌కు యుద్ధం వచ్చే పరిస్థితులు వస్తున్నాయని, కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా తీర ప్రాంత గ్రామాల్లో నివసించే వారు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఎప్పటికప్పుడు మీకు తెలిసిన సమాచారం దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలని సెల్ సిబ్బందికి అలాగే ప్రజలకు సూచించారు. ఈ రోజు నిర్వహించిన మాక్ డ్రిల్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ప్రజలు కూడా పోలీసులు నిర్వహించే మాక్ డ్రిల్ లాంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ, పోర్ట్ ఎస్సై, తోటపల్లిగూడూరు ఎస్సై వీరేంద్రబాబు, ఎమ్మార్వో, తోటపల్లిగూడూరు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూడా వైస్ చైర్మన్‌గా జాయింట్ కలెక్టర్ కార్తీక్



నెల్లూరు కలెక్టరేట్, మే 8, ప్రభాతవార్త నెల్లూరు జిల్లా నుడా వైస్ చైర్మన్‌గా జాయింట్ కలెక్టర్ కార్తీక్‌కు బాధ్యత చేప ట్టారు. జిల్లా జాయింట్ కలెక్టర్‌గా కల్లా బత్తుల కార్తీక్ బాధ్యతలు వహిస్తూనే ప్రభుత్వం అదనప బాధ్యతలుగా నెల్లూరు నూడ వైస్ చైర్మన్‌గా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో గురువారం జాయింట్ కలెక్టర్ కార్తీక్ నూడా కార్యాలయ సూపర్డెంట్ అల్లంపట్టి, కార్యాలయ సిబ్బంది కలెక్టర్ కార్యాలయంలోని జెసి చాంబర్లో జెసి కార్తీక్ లో కలిసి అభినందనలు తెలియజేశారు.

## టోల్ గేట్ వద్ద కూల్ డ్రింక్స్ లారీ బోల్తా



రాపూరు, మే8ప్రభాతవార్త జాతియ రహదారి 565పై వెలుగోను టోల్‌గెట్ వద్ద వున్న మలుపులో గురు వారం తెల్లవారుజామున కూల్ డ్రింక్స్ లారీ బోల్తా పడింది. శ్రీ కాళహస్తి నుండి ఆత్మకూరు వైపు వెలు తున్న లారీ రాపూరు నుండి పెంచలకోనకు వెళ్లే మలుపులో ఆదుపు తప్పి బోల్తా పడిపోయింది. ఈ ప్రమాదంలో లారీలోని కుల్ డ్రింక్స్ మొత్తం డ్యా మేజి కావడంతో పాటు లారీ కూడా భాగా దెబ్బతి నింది. అయితే డ్రైవర్,క్లీనర్‌లకు ఈ ప్రమాదంలో ఎటువంటి గాయాలు కాలేదు.

## ఎమర్జెన్సీనీ తలపిస్తున్న ప్రభుత్వ పాలన మండిపడ్డ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు రూరల్, మే 8, ప్రభాతవార్త** నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వరుస కుంభకోణాలకు పాల్పడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న వరుస కుంభకోణాలను ఇతర పత్రికలతో పాటు సాక్షి పత్రిక కూడా, ప్రచురించడంతో సాక్షి పత్రిక పై కక్ష కట్టారన్నారు. అందులో భాగంగానే గురువారం సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డిని నిర్బంధించి ఆయన ఇంట్లో పోలీసులు సోదాలు చేయడం దుర్మార్గమైన విషయం అన్నారు. పత్రికల్లో వార్తలు రాస్తే ఆ పత్రికల ఎడిటర్లను ఇలా దారుణంగా నిర్బంధించడం సరికాదన్నారు. ఇది ముమ్మాటికీ రాజకీయ కక్షగా అభివర్ణించారు. ఇలాంటి దారుణాలు చోటు చేసుకున్నప్పుడు ఈ సమాజం అసలు ఎక్కడికి పోతుందా అన్న ప్రశ్న తలెత్తుతుందన్నారు. సమాజంలో జరుగుతున్న అవినీతిని, దోపిడీలను పత్రికలు ఖండించకుండా ఇంకెవరు ఖండిస్తారో చెప్పాలని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమర్జెన్సీ రోజుల్లో ప్రతిపక్ష నాయకుల్ని నిర్బంధించి, వారిని ఎలా హింసించారో మనందరికీ తెలిసిన విషయమేనన్నారు. ఈరోజు అధికార పార్టీ అయిన తెలుగుదేశం పార్టీ కూడా ప్రతిపక్ష పార్టీ నాయకులు, కార్యకర్తలు, వారి మద్దతుదారుకు సంబంధించిన ఇళ్ళ లో సోదాలు జరిపి.. ఎవరో ఒకరి చేత అబద్ధపు వాంగ్మూలం ఇప్పించి.. అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించడం మనందరం ఈరోజు చూస్తున్నామన్నారు. ఈరోజు అధికార పార్టీకి వత్తాసు పాడుతూ పోలీసులు కూడా అత్యంత దారుణంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి దుర్మార్గాలను చూస్తూ ప్రజలు కూడా ఈ రోజు సిగ్గుపడాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయని అన్నారు. మరో పక్క దేశంలో పెహల్గాం లాంటి ఘటనలతో అమాయకులైన భారతీయుల ప్రాణాలను, ఉగ్రవాదులు, కబలిస్తూ దుర్మార్గానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాద చర్యలకు దీటుగా ఆపరేషన్ సింధూర్ పేరుతో ముష్కర్ మూకలను అంతమందించడంతో యావత్ భారతావని పండుగ చేసుకుంటుందన్నారు. అయితే రాష్ట్రంలో మాత్రం దుర్మార్గమైన పాలన సాగుతుందని ఇది ఎప్పుడు అంతమవుతుందా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతున్న అన్ని కుంభకోణాలు మరెక్కడా చోటు చేసుకోవడం లేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో 2.49 పైసలకు విద్యుత్ కొనుగోలు చేస్తే.. టిడిపి నేతలు గగ్గోలు పెట్టారని.. మేము అధికారంలోకి వస్తే 1.99 పైసలకే విద్యుత్ కొనుగోలు చేస్తామని చెప్పి.. ఈనెల రెండవ తేదీ యాక్సిస్ పవర్ కంపెనీతో ఒప్పందం పెట్టుకుని, 4.60 పైసలకి యూనిట్ విద్యుత్తును కొనుగోలు చేయడాన్ని ప్రజలు చూస్తూ ముక్కును వేలేసుకుంటున్నారని అన్నారు. ఈ విద్యుత్ కొనుగోలు ఒప్పందం 11 వేల కోట్ల స్కాం అన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచనే పెంచమని చెప్పి అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం నేడు.. సర్ చార్జీల పేరుతో ప్రజలపై 15 వేల కోట్ల భారం మోపిందని.. మండిపడ్డారు. టిడిపి ప్రభుత్వం చేస్తున్న.. మోసాలను ప్రజలు ఒక్కొక్కటిగా తెలుసుకుంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఈ మధ్యకాలంలో అతిపెద్ద కుంభకోణం ఉర్స కుంభకోణం.. ఇందులో 3 వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు. అలాగే అమరావతి రాజధాని టెండర్లలో కుంభకోణం, ఇసుక, క్వార్ట్జ్, లిక్కర్.. కుంభకోణాలతో కూటమి ప్రభుత్వం ఒక మాఫియాగా చెలరేగిపోతుందని ధ్వజమెత్తారు. ఈరోజు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో పూర్తిగా ప్రజా వ్యతిరేకతకు గురైందన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ 6 ఇన్స్టాల్మెంట్లు పెండింగ్,అలాగే.. విద్యార్థులకు వసతి దీవెన ఇంతవరకు చెల్లించలేదన్నారు. నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ, పథకాలన్ని ఏమయ్యాయో కూటమి నేతల సమాధానం చెప్పాలన్నారు. ఈరోజు రైతులకు గిట్టుబాటు ధర లేక ఆందోళన చెందుతున్న పరిస్థితులు తలెత్తుతున్నాయని గత వైసిపి ప్రభుత్వంలో పుట్టి 20 నుంచి 25 వేలు రూపాయలకు అమ్ముకున్న రైతులు నేడు 16 నుంచి 17వేల రూపాయలకు అమ్ముకోవాల్సిన దుస్థితి తలెత్తిందన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాలు, పూర్తిగా అధోగతిపాలయ్యాయని.. మరోపక్క వ్యాపారులు, వ్యాపారాలు లేక, విలవిలలాడుతున్నారని అన్నారు. రాజకీయ నాయకుల పై కేసులు పెట్టడం వారిని జైలుకు పంపించడం.. సర్వసాధారణంగా జరుగుతున్న విషయమైనప్పటికీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కూడా నిర్బంధించి, వారిపై తప్పుడు కేసులు బనాయించి వారిని జైల్లో పెట్టడం దుర్మార్గం అన్నారు. ఐపీఎస్ సీతారా ్మాంజనేయులు విషయంలో ఇది స్పష్టంగా కనిపిస్తుందని.. ఒక డీజీ ర్యాంకు కలిగిన అధికారిని ఈ విధంగా ఎవరో చెప్పిన అబద్ధపు స్టేట్మెంట్ ఆధారంగా ఆయన్ను అరెస్ట్ చేసి కేసులు పెట్టి జైల్లో వేయడం దుర్మార్గమన్నారు. ఇలా ఈ కేసులకు ఎవరైతే సహకరిస్తున్నారు. రేపటి రోజున ఈ ఐఎఎస్, ఐపీఎస్ అధికారుల పరిస్థితి ఏంటో ఆలోచించుకోవాలన్నారు. ఈ విధంగా కేసులు పెట్టే సంస్కృతి అసలు ఇప్పుడైనా ఎక్కడైనా చూసామా కేవలం కూటమి ప్రభుత్వంలో మాత్రమే ఇలాంటి అన్యాయాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు లిక్కర్ అయితే విపరీతంగా ఏరులై పారుతుందని.. బెల్టు షాపులు పర్మిట్ రూములు, సమయం సందర్భం లేకుండా ఇష్టా రీతిలో మద్యం తాగిస్తూ టిడిపి ప్రభుత్వం దారుణాలకు తెగబడుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో లిక్కర్ ప్రతి బాటిల్‌ను స్కాన్ చేసి ఎంతో పారదర్శకంగా, జవాబుదారితనంగా లిక్కర్ అమ్మి.. అమ్మిన ప్రతి రూపాయిని.. చలానా కట్టి బ్యాంకుకు జమ చేయడం జరిగిందన్నారు. ప్రతిమద్యం షాపులో 8 మందిని ఎంప్లాయిస్ ని ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి పై కూడా అక్రమ కేసు బనాయించి.. ఆయనకు ఈరోజు బెయిల్ రాకుండా చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో ఎంతో హుందా, పరిపాలన అందించేందుకు జగన్ మోహన్ రెడ్డికి సహాయపడిన ధనుంజయ రెడ్డిని, కృష్ణమోహన్ రెడ్డి లాంటి సివిల్ సర్వీసెస్ అధికారులను లిక్కర్ కేసులో అరెస్ట్ చేయడం దారుణం అన్నారు. ఇలా కూటమి ప్రభుత్వం దారుణాలకు పాల్పడుతూ మీడియా గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తుందని చంద్రశేఖర్ రెడ్డి మండిపడ్డారు. ఇలాంటి దారుణాలు రాబోయే రోజుల్లో కూడా చోటు చేసుకుంటే భవిష్యత్తులో ప్రజలే రోడ్డుపైకి వచ్చి, ఎదురు తిరిగి పోరాడే పరిస్థితి వస్తుందని, కూటమి ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు.

## సిరిపురం గోల్డెన్ టెంపుల్‌లో భక్తబృందం



వలేటివారిపాలెం మే 8, ప్రభాతవార్త తమిళనాడులోని రాయవేలూరు సిరిపు రంలోని గోల్డెన్ టెంపుల్ సేవలో కందు కూరు పరిసరప్రాంత సేవాబృందం సభ్యులు పాల్గొన్నారు. మూడు రోజులు పాటు జరిగే బ్రహ్మోత్స వాల్లో లక్ష్మీఅ మ్మవారికి ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కందుకూరు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తబృందం గత కొంతకాలంగా మాలకొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంతోపాటు విజయవాడ కనకదుర్గమ్మ తల్లి, శ్రీశైలం మల్లికార్జునస్వామి దేవా లయ తదితర దేవాలయాల కార్యక్రమాల్లో పాల్గొని ఉచిత సేవలు అందిస్తున్నారు. తద్వారా ఆలయ నిర్వ హాకులు, భక్తులు మనస్సులో సుస్దిర స్దానం సంపాయించారు. ఇందులో బాగంగా సిరిపురం గోల్డెన్ టెంపుల్ బ్రహ్మోత్స వాల సందర్భంగా సుమారు 20మందికి పైగా భక్తులు గోల్డన్‌టెంపుల్‌లో భక్తులకు సేవలందిస్తున్నట్లు భక్తబృందం నాయకులు తొట్టెంపూడి రమణయ్యస్వామి తెలిపారు.

## భార్యను కిరాతకంగా కత్తితో నరికిన భర్త

### -అనుమానంతోనే భార్యను హత్య చేసిన భర్త



**వెంకటాచలం మే 8 ప్రభావత వార్త:** భార్యను అతి కిరాతకంగా కత్తితో నరికి చంపిన ఘటన మండల పరిదిలోనే చవటపాళెం పంచాయతీలోనే అబ్బీ సాహెబ్ కండ్రిగలో బుధవారం రాత్రి సంచలనం రేపింది. వివరాలు పొదల కూరు మండలంలో వామిటిపత్తి గ్రామానికి చెందిన పచ్చిపాల బాబు, భారతి (30) దంపతలుకు 18 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వాల్లకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమార్తె 8దవ తరగతి చదువుతుండగా మరో కుమార్తె ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తైంది. కొన్నాల్లు వాల్ల కాపురం సజావుగా సాగింది ఇటీవల కాలంలో భార్య భర్తల మధ్య గొడవలు చోటు చేసుకున్నాయి. భార్య వేరే వాళ్ళతో ఫోన్లో మాట్లాడుతున్న అనుమానంతో బాబు భార్య అయిన భారతిని వేదించేవాడు. ఇటీవల మూడు నెలల క్రితం భార్యభర్తల మధ్య గొడవలు రావడంతో బాబు పురుగుల మందు సేవించాడు. ఎలాగైన భార్యను హతమార్చాలనుకొని భర్త నిర్ణయించుకున్నాడు దీంతో ఈ నెల 1వ తేదీన భారతి అక్కైన మండలకృష్ణవేణి వెంకటాచలం మండలం లోని చవటపాళెం పంచాయతీలోనే అబ్బీ సాహెబ్ కండ్రిగ లో నివాసం ఉంటున్నారు. పిల్లలకు సెలవులు కావడంతో అక్క ఇంటికి బాబు, భారతి ఇద్దరు పిల్లలతో కలిసి వచ్చారు. దీంతో బాబు భారతిని హతమార్చాలని ముందస్తు ప్రణాళికతో నిర్ణయించుకున్నారు దీంతో బుధవారం అర్ధ రాత్రి భార్యభర్తలు ఇద్దరు మిద్దపై నిద్రిస్తుండగా 1:00 గంట సమయంలో భర్త కత్తితో భార్యను అతి కిరాతకంగా గొంతు కోసి హత్య చేశాడు. దీంతో ఇంట్లో నిద్రిస్తున్న వాళ్ళు అనుమానము వచ్చి పరిశీలించగా భారతీ రక్తపు మడుగుల మధ్య కిరాతకంగా మృతి చెంది ఉంది. వెంటనే బంధువులు ,గ్రామ స్తులు బాబుని అదుపులోకి తీసుకొని వెంకటాచలం పోలీసులకు సమాచారం అందించారు. వెంకటాచలం సిఐ సుబ్బారావు,ఎస్సై ఆంజనేయులు సంఘటన స్థలానికి చేరుకొని నిండితుడిని అదుపులోకి తీసుకొని హత్యకు గల కారణాలను స్వీకరించారు. మృత దేహన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వలేటివారిపాలెంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**వలేటివారిపాలెం మే 8, ప్రభాతవార్త** వలేటివారిపాలెంలో గురువారం డా॥ బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కులవివక్షపోరాట సమితి,స్దానిక అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కేవీపీఎస్ నేత సాధు చెన్న కేశవులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు జీవీబీ కుమార్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మాదాల రమణయ్యలు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. తొలుత అతిధులతోపాటు స్దానిక సర్పంచ్ సాధు శ్రీలత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసినివాళులు అర్పించారు. అనంతరం అతిధులు మాట్లాడుతూ అంబేద్కర్ అందరి వాడన్నారు. ప్రపంచమేధావి అయిన అంబేద్కర్‌ను కొందరు కొన్ని వర్గాలకు చెందిన వ్యక్తిగా ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు. రాజ్యాంగ సృష్టికర్త, సామాజిక,ఆర్ధిక వ్యత్యాసాల నివారణకు రిజర్వేషన్‌లు కల్పించిన మహాసంఘసంస్కర్త అని కొనియాడారు. దేశానికి ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఆయన అన్ని వర్గాల ప్రజల ఆశాదీపం అన్నారు. ప్రస్తుత పాలకులు అంబేద్కర్ రాజ్యాంగాన్ని తప్పుదోవ పట్టిస్తున్నట్లు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘనేతలు దువ్వూరి జాన్, గుండ్ల తోటి మాధవమూర్తి, జక్రయ్య, బాస్కర్‌రావు, గ్రామపెద్ద సాధు లక్ష్మయ్య, సాదు రామాంజయ్య, సన్నీ, సాదుచినమాలకొండయ్య, సిహెచ్ శివరామయ్య, ఆరెతోటి రవి, చెన్నక్రిష్ణవేణు, మధు, తదితరులు పాల్గొన్నారు. అభ్యుదయ ఆర్ట్స్ అకాడమిచే అంబేద్కర్ జీవిత చరిత్రను స్మరిస్తూ 'సంఘం శరణం గచ్ఛామి' అనే నాటకంను ప్రదర్శించారు. ప్రముఖ కళాకారుడు ఎంఎస్సార్ స్వామిదాస్ కళాకారుల నటనాకౌశల్యాన్ని ప్రశంసించారు.

## పెనుశిల నృసింహుని సేవలో తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి సుధ



**పెంచలకోన(రాపూరు), మే8ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన లోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామిని గురువారం తెలంగాణా రాష్ట హైకోర్టు న్యాయమూర్తి జెపి సుధ తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. కోనకు వచ్చిన న్యాయమూర్తికి ఆలయ అధికారులు ఆధికారులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతంపలికారు. అనంతరం శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహస్వామి వారికి, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారికి, శ్రీ అంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆస్థాన మండపంలో వేదపండితులు ఆమెకు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు ఆందజేసి స్వామివారి తీర్ధ ప్రసాదాలను, చిత్రపఠాన్ని అందజేశారు. ఆలయ అర్చకులు గుండ్లూరు శశి స్వామి, పలువురు దేవస్థానం సిబ్బంది వున్నారు.

## వీరయ్య చౌదరికి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే



**కందుకూరు, మే 8, ప్రభాతవార్త** ఇటీవల ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలులో హత్యకు గురైన వీరయ్య చౌదరి దశదిన కర్మ వారి స్వగ్రామం అమ్మనబ్రోలులో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే వీరయ్య చౌదరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఒంగోలు డైరీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులు గల రైతులను గుర్తించు కార్యక్రమం



ఉదయగిరి, మే 8, ప్రభాతవార్త ఉదయగిరి మండల పరిధిలోని అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన గల రైతులకు గుర్తించు కార్యక్రమం గురువారం ప్రారంభమైనట్లు ఉదయగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు పి.చెన్నారెడ్డి తెలిపారు. వెబ్ ల్యాండ్ నందు భూమి కలిగిన రైతుల వివరాలను అన్నదాత సుఖీభవ వెబ్ సైట్ నందు గ్రామ వ్యవసాయ సహాయకులకు రైతు సేవ కేంద్రాల్లో ఉంచినట్లు తెలిపారు. సీతారాంపురం మండలంలో 6003 మంది దుత్తలూరు 10374 మంది ఉదయగిరి మండలంలో 8695 మంది, వరికుంటపాడు మండలంలో 10968 మంది, మర్రిపాడు 11415 మంది రైతుల భూమి వివరాలు ఆధార్ వివరాలు వెబ్ సైట్ నందు ఉంచారు. రాజ్యాంగ పదవిలో ఉన్న వారు, చనిపోయిన రైతులు, ప్రభుత్వ ఉద్యోగులు నెలకు రూ.10వేలు మించి పింఛన్ పొందువారు, ఇన్‌కమ్ టాక్స్ కట్టేవారు భూమి లేని వారు ఈ పథకానికి అనర్హులు, రైతు సేవ కేంద్రాలలో ఈనెల 20వ తేదీ లోపు అర్హత గల రైతులకు గుర్తింపు కార్యక్రమం అయిన వెంటనే ఆర్‌టీజీఎస్ వారు అన్ని రికార్డులను వెరిఫై చేసి తిరిగి గ్రామ వ్యవసాయ సహాయకులకు పంపడం జరిగింది. ప్రతి రైతు ఈకేవైసీ చేయడం ద్వారా అర్హత గల రైతులు తుది జాబితాలో అన్నదాత సుఖీభవలకు అర్హులుగా గుర్తించడం జరుగుతుంది.

## ఆరని ఉదయగిరి అడవులు.. పట్టించుకోని ఫారెస్టు అధికారులు



ఉదయగిరి, మే 8, ప్రభాతవార్త వెలిగొండ నల్లమల అటవీ ప్రాంతంలో అంతర్భాగమైన ఉదయగిరి కొండలు నిత్యం అగ్గిరాజు కుంటున్నాయి. ఇంత జరుగుతున్నా అటవీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు తప్ప పరిసర గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి అడవిలో తిరిగే వ్యక్తులను మందలించటం ఏమి చేయకుండా ఉండటం, క్షేత్ర స్థాయి అధికారులు అడవి ప్రాంతానికి వెళ్లకుండా ఉండటం వలనే అడవులకు నిప్పులు పెడుతున్నారని పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇస్తున్న టీఏలు, డీఏలు దిగమింగుతూ ఉద్యోగానికి పంగనామం పెడుతూ అడవులను గాలికి వదిలేశారంటూ ఆరోపిస్తున్నారు. అటవీ అధికారులు ఈ వేసవి కాలంలో కరెక్ట్‌గా విధులు నిర్వహిస్తే అడవులకు నిత్యం నిప్పు ఎందుకు పడుతుందంటూ గ్రామీణ ప్రాంత ప్రజలు సందేహ పడుతున్నారు. ఈ ఉదంతంపై జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరపాలని కోరుతున్నారు.

## ఉప సర్పంచ్ పదవికి 'మిడదాల' రాజీనామా



**వింజమూరు, మే 8, ప్రభాతవార్త** వింజమూరు పంచాయతీ ఉప సర్పంచ్‌గా ఇప్పటి వరకు బాధ్యతలు నిర్వహించిన మిడదాల జయలక్ష్మీ గురువారం తన రాజీనామా లేఖను ఎంపీడీఓ కే.శ్రీనివాసరెడ్డికి అందజేశారు. వ్యక్తిగత కారణాల వల్ల తన బాధ్యతలను నిర్వర్తించలేకపోతున్నానని అందుచేత రాజీనామాను సమర్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. రాజీనామా లేఖను జిల్లా ఉన్నతాధికారులకు అందజేస్తానని ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ గోపికృష్ణ, కార్యాలయపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధుసూధన్‌రావుకు నివాళులర్పించిన పలు సంఘాల నేతలు



కావలి, మే8 ప్రభాతవార్త ఉగ్రదాడిలో మృతిచెందిన మధుసూధన్‌రావు చిత్రపటానికి పూలమాలలువేసి పలు సంఘాల నేతలు నివాళులర్పించారు. గురువారం మధుసూధన్‌రావు దశదిన కార్యక్రమంలో వారు పాల్గొని సంతాపం తెలిపారు. కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కుటుంబానికి కాపుజాతి సంఘీయులు చేదోడువాదోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ పోకల రవి, బీస్ వైస్ ప్రెసిడెంట్ మునిశేఖర్, చలపతి, కమతం సుబ్బారావు, జనసేన సుధామాధవ్, కాపు టీచర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ (కాత్వ), బలిజ అభ్యుదయ సేవాసంస్థ (బీస్), కాపుసంక్షేమసేన, జనసేన, ఉద్యోగ, ఉపాధ్యాయ అసోసియేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్ల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి



**కోవూరు, మే 8 ప్రభాతవార్త :** మానవ శరీరంలో అత్యంత ప్రధానమైన కళ్ల పట్ల నిర్లక్ష్యం చేస్తే జీవితమే అంధకారం అవుతుందని సీనియర్ కంటి వైద్యులు డాక్టర్ ఆకాష్ తెలిపారు. కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం చాగణం లలితమ్మ-భాస్కర్‌రావు మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద నేత్రాల య సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు సీఈవో సీతారామనాయుడు మాట్లాడుతూ కంటి సమస్యలకు సంబంధించి సీనియర్ వైద్య నిపుణులైన డాక్టర్ ఆకాష్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. నెల్లూరు , తిరుపతి జిల్లాల్లోని ప్రతి మండల కేంద్రంలో తమ ట్రస్టు ఆధ్వర్యంలో అరవింద ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తూనే ఉన్నామన్నారు. నేత్ర సమస్యలు ఉన్న వారు ఈ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో 190 మందికి పరీక్షలు నిర్వహించి అందులో 60 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 40 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. పరీక్షలకు వచ్చిన వారిలో 50 మందికి కంటి ఆపరేషన్లను ఉచితంగా చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ శిబిరంలో పాల్గొన్న రోగులకు ట్రస్టు ఆధ్వర్యంలో భోజనం కూడా అందజేశారు. ట్రస్టు ఏవో గల్ల కృష్ణ, అరవింద నేత్రాలయ సిబ్బంది దిలీప్, తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛ గ్రామాలకు ప్రజలు సహకరించాలి



**కోవూరు, మే 8 ప్రభాతవార్త :** గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా తయారయ్యేందుకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకారం అం దించాలని గ్రామ సర్పంచ్ వై. విజయ తెలిపారు. కోవూరు పం చాయతీ పరిధిలోని పెళ్లకూరు కాలనీ ప్రాంతంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశాల మేరకు పంచాయతీ ఆధ్వర్యంలో ఇంటింటికీ చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు చెత్తాచెదారాలను తమ ఇష్టానుసారంగా ఎక్కడంటే అక్కడ పడవేయకుండా చెత్త బుట్టల ద్వారా మీ ఇంటి దగ్గరకు వచ్చే పారిశుధ్య కార్మికులకు అందించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతపై మరింత అవగాహన చేసుకోవడమే కాకుండా సకాలంలో ఇంటి పన్నులు, కుళాయి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, సీనియర్ వార్డు సభ్యులు గాదిరాజు అశోక్‌కుమార్, బెల్లంకొండ విజయకుమార్, సీనియర్ పార్టీ నేతలు రవి కుమార్, సాయిరెడ్డి, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## మేలుజాతి దూడల ఉత్పత్తిపై రైతులు దృష్టి సారించాలి



**కోవూరు, మే 8 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో అంతరించి పో తున్న మేలుజాతి పాడి పశు వులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి పాల ఉత్పత్తిని ఘననీయంగా పెంచేలా పాడి రైతులు తమవంతు చొరవ తీసుకోవాలని డీఎల్‌డీఏ ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీనివాస రా వు అన్నారు. కోవూరులోని శాంతి నగర్‌లో ఉన్న పశు వైద్యశాల ప్రాంగణంలో గురువారం ఆంధ్రప్రదేశ్ పశు గణాభివృద్ధి సంస్థ జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ గోకుల్ మిషన్‌లో భాగంగా అమలు చేస్తున్న జాతీయ కృత్రిమ గర్భధారణ పెయ్యదూడల ఉత్పత్తి కార్యక్రమం ద్వారా రైతులు మేలుజాతి దూడల పెంపకం చేపట్టి తమ ఆదాయాన్ని ఘననీయంగా పెంచుకోవాలన్నారు. ఇటువంటి శిబిరాలను జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో ఏర్పా టు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా పాడి రైతులు మేలుజాతి పెయ్యదూడలకు గానూ దూ డ పుట్టిన వెంటనే ఒక గంటలోగా ఆ దూడకు జున్నుపాలు తాగిస్తే వ్యాధినిరోధక శక్తి పెరిగి ఎటువంటి రోగాలు దరిచేసే అవకాశం ఉండదన్నారు. ముఖ్యంగా పుట్టిన 10 రోజుల్లోగా తొలిదశ డీవార్మింగ్ చేయిం చాలన్నారు. మూడు నెలల వరకు పాలు పట్టించి అనంతరం పశుదాణాపై దూడలకు దృష్టి మళ్లించాల న్నా రు. లింగ నిర్ధారిత వీర్యం ద్వారా మేలుజాతి రకం పెయ్యదూడలను ఉత్పత్తి చేసుకోవాలన్నారు. బ్రూసెల్లస్ వ్యాధి సోకకుండా క్రమం తప్పకుండా ఇంజక్షన్‌లు వేయించుకోవాలన్నారు. 2030 సంవత్సరం నాటికి భారతదేశంలో ఎక్కడా కూడా గాలికుంటు వ్యాధి లకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణమౌర్య మాట్లాడుతూ కృత్రిమ గర్భధారణ ద్వారా పెయ్యదూడ మాత్రమే పుట్టే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఈ వీర్య నాళికలను సబ్సిడీతో రైతులకు అందజేయడం జరుగుతుందని, సబ్సిడీతో దీనిని వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచేలా పాడి రైతులు తగు చొరవ తీసుకోవాలన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పశు వైద్యులు వాణి శంకర్, ప్రీతి సాల్మన్, షబానా, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న పశు పోషకులకు దూడలు పెంపకం చేస్తున్న పాడి రైతులకు అవసరమైన మందులు, మినరల్ మిక్చర్ ఉచితంగా అందజేయడం జరిగింది. పశు వైద్యులు వాణి శంకర్, ప్రీతి సాల్మన్, షబానా, పొబ్బారెడ్డి మల్లికార్జునరెడ్డి అత్తిపల్లి గోవిందరెడ్డి ఇంతా శ్రీకాంత్‌రెడ్డి పాడి రైతులు తదితరులు ఉన్నారు.

## పెట్రోల్ బంక్ పనులు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, మే 8 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఇనమడుగు గ్రామంలో నిర్మిస్తున్న పెట్రోల్ బంక్ నిర్మాణ పనులను గురువారం జిల్లా సహకార బ్యాంక్ సీఈవో శ్రీనివా సరావు నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాణంలో ఉన్న పలు విభా గాలకు సంబంధించిన పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. సాధ్యమైనంత త్వరగా పెట్రోల్ బంక్ నిర్మాణ పనులు పూర్తి చేసి వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉద్యోగులు ఉన్నారు. ఈ సందర్భంగా సహకార బ్యాంక్ సీఈఓ శ్రీనివాసరావు పడుగుపాడు పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారి, టాటా బెంజ్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న ఆటో నగర్ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ ఆటోనగర్‌కు సంబంధించి ఒక యూనియన్‌ను ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో వివిధ మెకానిక్ పరిశ్రమల ఏర్పాటుకు రుణ సౌకర్యం కోసం పడుగుపాడు సొసైటీకి సంబంధిత నిర్ణీత ప్రొఫార్మాలో ఆధారాలన్నీ జతకూర్చి అందజేశారు. ఈ మేరకు సీఈవో ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఆటో నగర్ యూని యన్‌తో కూడా ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. త్వరలో దీనికి సంబంధించి రుణ సౌకర్యాన్ని అందు బాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పరిశీలనలో సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## తడి చెత్త, పొడి చెత్త రూపంలో అందజేయాలి



**కోవూరు, మే 8 ప్రభాతవార్త :** గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా తయారయ్యేందుకు ప్రజలు తడి చెత్త పొడి చెత్త రూపంలో తమ ఇంట్లోని చెత్తను పారిశుధ్య కార్మికులు అందజేయాలని ఈవోపీఆర్డీ శ్రీనివాసులు అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెంలో జరుగుతున్న పారిశుధ్య పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు చేపట్టిన చెత్తను తడి చెత్త, పొడి చెత్త రూపంలో చెత్త నుంచి సంపద కేంద్రాలకు చేర్చాలన్నారు. అక్కడ వాటి ద్వారా ఎరువును తయారు చేయడం జరుగుతుంద న్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు చెత్తాచెదారాలను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పారిశుధ్య కార్మికులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాదరావు, పారిశుధ్య కార్మికులు ఉన్నారు.

## కూటమి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు మానుకోవాలి



**కోవూరు, మే 8 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన త ర్వాత రాష్ట్రంలోని అనేక ప్రాం తాల్లో జర్నలిస్టులపై తమ ఇష్టా నుసారంగా దాడులు చేయడం, అరెస్టు చేయడం జరుగుతుం ద ని, ఇటువంటివి మానుకోవాలని కోరుతూ ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ ఆదేశాల మేరకు గురువారం పాత్రికేయులు కోవూ రు డిప్యూటీ తహసీల్దార్ నాజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంట్లో పోలీసులు చొరబడి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా సోదాలు నిర్వ హించడం ఎంతవరకు సబబన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పుల్‌స్టాప్ పెట్టాలన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో నినాదాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోని ఐదు మండలాల పాత్రికేయులు పాల్గొన్నారు.

## మేలుజాతి దూడలకు బహుమతులు పంపిణీ



**కోవూరు, మే 8 ప్రభాతవార్త :** శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాలలో గురువారం నిర్వహించి లేగదూడల ప్రదర్శనలో అధిక సంఖ్యలో లేగదూడలు ఈ కార్యక్రమానికి హాజరయ్యాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దూడల్లో వాటి యొక్క జాతి లక్షణం, పెరుగుదల, పోషణను పశు సంవర్ధక శాఖ అధికారులు పరిశీలించి 4 దూడలను ఎంపిక చేశారు. మొదటి బహుమతిగా అత్తిపల్లి గోవిందరెడ్డి దూడకు, రెండు బహుమతిగా పొబ్బారెడ్డి మల్లికార్జునరెడ్డి దూడకు, మూడవ బహుమతిగా వంటేరు శ్రీనివాసులురెడ్డి దూడకు, నాల్గవ బహుమతిగా ఇంతా శ్రీకాంత్‌రెడ్డి దూడకు అధికారులు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాడి రైతులను డీఎల్‌డీఏ కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్యలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో .మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పశు వైద్యులుడాక్టర్ వాణి శంకర్,డాక్టర్ ప్రీతి సాల్మన్,డాక్టర్ షబానా, పొబ్బారెడ్డి మల్లికార్జునరెడ్డి అత్తిపల్లి గోవిందరెడ్డి ఇంతా శ్రీకాంత్‌రెడ్డి పాడి రైతులు తదితరులు ఉన్నారు.

## వైభవంగా షిరిడీ సాయినాథునికి పూజలు



**కోవూరు, మే 8 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో గురువారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మందిర వ్యవస్థాపకులు పచ్చిపాల సుజాత, ఫౌండర్ ట్రస్టీ పచ్చిపాల గోపాల్‌రెడ్డి, ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, పచ్చిపాల మల్లికార్జున్‌రెడ్డి, భక్తులు ఉన్నారు.

## జువాలజీ అధ్యాపకురాలు పద్మజ ఫారెన్ సర్వీస్‌కు ఎంపిక



**కావలిరూరల్, మే 8 ప్రభాతవార్త** కావలి పట్టణానికి చెందిన, కొండా పురం మండలం కొమ్మి ఉన్నత పాఠశాలనందు బయోలాజికల్ సైన్సు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఎం.పద్మజ ఉపాధ్యాయ శిక్షణ కేంద్రం (డైట్)లో జువాలజీని బోధించుటకు ఫారెన్ సర్వీసు కింద ఎంపిక కావడం జరిగింది. ఈమె ఇటీవల నెల్లూరులో ట్యూబ్‌బేస్డ్ పరీక్ష ఇంటర్వ్యూలో మంచి ప్రతిభను కనపరచినందుకు ఈమె ఎంపిక కావడం జరిగింది. కావలి, కొమ్మిలో పలువురు ఉపాధ్యాయులు ఆమె ఫారెన్ సర్వీసుకు ఎంపికకా వడంపట్ల గురువారం హర్షం వ్యక్తం చేసి అభి.నందనలు తెలియచేశారు.

## కాలువ పూడిక తీత, అభివృద్ధి పనులను పరిశీలించిన డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు



**దగదర్తి, మే 8, ప్రభాతవార్త** కావలి కాలువ పూడిక తీత, అభివృద్ధి పనులను కాలువ రెండవ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీకే సుబ్రహ్మణ్యేశ్వరరావు, సిబ్బంది గురువారం పరిశీలించారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో ఈఈ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి కాల్వ పూడిక తీత జంగిల్ క్లియరెన్స్ జీప్ ట్రాక్ పనులను చేపట్టనందున ప్రస్తుత ప్రభుత్వం చొరవతో పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. కాలువ నీటి సామర్థ్యం తగ్గి చివరి ఆయకట్టు రైతులు ఇబ్బందులుపడుతుండగా ఎమ్మెల్యే కావ్య కృష్ణ రెడ్డి కాలువ అభివృద్ధికి నాలుగు కోట్ల నిధులు మంజూరు చేయించారన్నారు. ఈనెల 15వ తేదీ లోపు 99శాతం పని పూర్తి చేసి రెండో పంటకు నీరు అందించడం జరుగుతుందన్నారు. రైతాంగం వరికి బదులు ఆరుతడి పంటలు వేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ మురళీకృష్ణ, మహేష్, ఏఈఈ లక్ష్మీరూప, వర్క్ ఇన్‌స్పెక్టర్ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కొండయ్య నాయుడు అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**దగదర్తి, మే 8, ప్రభాతవార్త** దగదర్తి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులు, తలమంచి మేజర్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ డైరక్టర్ ఉన్నం చిన్న కొండయ్య నాయుడు(48) ఆరో గ్యం సరిలేక బుధవారం నాడు మృతి చెందడం జరిగింది. ఆయన అంత్యక్రి యలు గురువారం కుటుంబ సభ్యులు నిర్వహించారు. అంత్యక్రియల్లో ఎమ్మెల్యే కావ్యకృష్ణారెడ్డి పాల్గొని చిన్నకొండయ్య మృతికి నివాళుల ర్పించారు. ఆయన కుమారుడు ఉన్నం మధుని కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట పమిడి రవి కుమార్ చౌదరి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

## తహశీల్దార్‌ను కలిసిన బహుజన సంఘం అధ్యక్షులు ఇర్ల వెంకట రమణయ్య



**దగదర్తి, మే 8, ప్రభాతవార్త** దగదర్తి మండల తహశీల్దార్ పి.కృష్ణను న్యాయవాది, బహుజన ప్రజా సంఘం అధ్యక్షుడు ఇర్ల వెంకట రమణయ్య గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని గతంలో జరిగిన రీ సర్వే లోపాలపై ప్రత్యేక చర్యలు తీసుకుని ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి భూములు ఇచ్చిన రైతులకు త్వరితగతిన పరిహారం కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది గుంజి నరేష్, కాపు నాయకుడు అమిరిశెట్టి కొండలరావు పాల్గొన్నారు.

## నృసింహుని రంగు,రంగుల గొడుగులు సమర్పణ



**పెంచలకోన(రాపూరు),మే8ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల మొదటి రోజుగురువారం పలువురు భక్తులు స్వామి వారికి రంగు,రంగుల గొడుగులు కానుకగా సమర్పించారు. చేజర్ల మం డలం కొలపనాయుడుపల్లికి చెందిన పలువురు భక్తులు ఈ గొడుగులను తీసుకొని వచ్చి గోనుపల్లి నుండి కాలినడకన పల్లకీలో వెలుతున్న స్వామి వారి వెంట కోనకు చెరుకోని స్వామి కి పూజలు నిర్వహించి గొడుగులను స్వామికి సమర్పించి వారి మొక్కులు చెలించుకున్నారు.

## దేశంలోనే ప్రసిద్ధ ఆట క్యారమ్స్



**వింజమూరు, మే 8, ప్రభాతవార్త** మన దేశంలో పుట్టి అభివృద్ధి చెందిన ఓపెన్ టేబుల్ గేమ్ క్యారమ్స్ అని గ్రంథాలయ అధికారి జ్యోతి కొండయ్య తెలిపారు. గురువారం గ్రంథాలయ వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమంలో భాగంగా గురువారం జరిగిన క్యారమ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్ధులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్యారమ్స్ ఆట భారతదేశంలోని పాటియాలలోని ఒక రాజభవనంలో మొదలైంది అన్నారు. ముందుగా గాజుతో చేసిన క్యారంబోర్డుతో ఈ ఆట ప్రారంభించారన్నారు. వివిధ పరిణామాలు, కార్నర్లు ప్యాకెట్ పరిమాణాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. క్యారం భారతదేశంలోనే ప్రసిద్దిగాంచిందని అన్నారు. ఈ ఆటను అన్ని వయసుల వారు ఆడేందుకు ఆసక్తి చూపుతారన్నారు. ఈ ఆటల వల్ల మానసికమైన సంతోషం కాలక్షేపం జరుగుతుందని తెలిపారు. సరదాగా కాసేపు అనుకుంటూ ఈ క్యారమ్స్ ఆడినట్లయితే మనసు ప్రశాంతంగా ఉండి పని చేస్తుందన్నారు. ఈ ఆటకు స్ట్రైకర్, గోలీలు ఉపయోగిస్తారు అన్నారు. ఆడేటప్పుడు మనసంతా ఆట పైనే కేంద్రీకరించి వ్యూహాత్మకంగా ఆడుతారని తెలిపారు. కాబట్టి విద్యార్థులు ఎప్పటి నుండే పలు రకాల ఆటలపై శ్రద్ధ చూపి నేర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉన్నారు.

## కాలువ పూడిక తీత ఏర్పాటు చేయాలి మాజీ సర్పంచ్ సమాధి శ్రీనివాసులు



**విడవలూరు, మే 8, ప్రభాతవార్త :** మండలంలో ఉన్న చౌక చర్ల పంచాయతీ చెరువు కాలువ క్రింద నీటి సాగు సక్రమంగా లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని నీటి సంఘ ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ సమాధి శ్రీనివాసులు పేర్కొన్నారు. విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ చెరువు నుండి రైతన్నలకు సక్రమంగా సాగునీరు వెళ్లాలంటే పంట కాలు వల్లో ఉన్న పూడిక తొలగించి రైతులకు సాగునీరు అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు.

## అనాది బిడ్డలకు తోడుంటాం : ప్రవీణ్ కుమార్



**కొడవలూరు, మే 8 ప్రభాతవార్త :** విద్యార్థిని విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నత భవిష్యత్‌కు వెళ్లాలని రామాపురం గ్రామానికి చెందిన పొన్నూరు ప్రవీణ్ కుమార్ పేర్కొ న్నారు.మండలంలోని టప తోపు గ్రామంలో ఉన్న విశ్వ జనని ఆశ్రమంలో అనాది బిడ్డలను సందర్శించి ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మంచి చదువు చదివి తల్లితండ్రుల ఆశ్రమానికి మంచి పేరు తీసుకురావాలి అలాగే భావితరాలకు ఆదర్శం అవ్వాలని ఆయన తెలిపారు. కొద్దిసేపు విద్యార్థులతో సరదాగా మాట్లాడి, చదువు గొప్పతనంపై వివరించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుక సందర్భంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ జనని వ్యవస్థాపకులు, చందు, వినయ్, కిషోర్, సాయి, సంతోష్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## పైలాన్ విధ్వసం చేసి మాపైన ఆరోపణలు చేస్తారా?



**బిట్రగుంట మే 8 ప్రభాతవార్త** పట్టణంలో పైలాన్ విధ్వం సంలో అప్పుటి ఎంఎల్ఏ రామిరెడ్డి ప్రతాపకుమార్ రెడ్డి పాత్ర ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉందని మండల టీడీపీ కన్వీనర్ ఎం. నాగేశ్వరావు విమర్శించారు. మండల పార్టీ కార్యాలయంలో గురు వారం విలేకరుల సమావేశం నిర్వహించారు. కావలి పట్టణంలో గత టిడిపి ప్రభుత్వ హయాంలో బీద సోదరుల సహకారంతో మాజీ ఉపరాష్ట్రపతి కేంద్రమంత్రి హోదాలో ఉన్న వెంకయ్య నాయుడు 100 కోట్ల రూపాయలు వ్యయం తో అమృత పథకం కింద నిధులు మంజూరు చేశారని అందుకు చిహ్నంగా అప్పటి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ పైలాన్ ఏర్పాటు చేసి ఆవిష్కరిస్తే దానిని కుట్రలు కుతంత్రాలు పన్ని కూల్చివేసిన ఘనత అప్పటి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిదేనని ఆరోపించారు అప్పటి కావలి మున్సిపల్ కమిషనర్ దీనిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే దానిని అధికార పలుకుబడితో ఆధారాలు ఏమీ లేవని కేసు మూసి వేశారన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాస్తవాలు తెలుసుకొని కేసును రీ ఓపెన్ చేసి అందులో పాత్ర ఉన్న వారందరిని అరెస్టు చేస్తున్నారు అని చెప్పారు. దీనిపై చట్టం తన పని తాను చేసుకోపోతుంటే వైసీపీ నేతలు పని కట్టుకొని కావలి ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట కృష్ణారెడ్డి పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. కావలి ని కాపు కాస్తు అభివృద్ధివైపు నడిపిస్తుంటే వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ ప్రజలను ప్రక్క దోవపట్టిస్తున్నారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో బోగోలు మండలంలో బీసీ నేత రావి విజయ్ కుమార్, ఎస్సీ నేత పైడి హర్ష పైన అక్రమ కేసులు బనాయించిన ఘనత వైసిపి నేతలకే దక్కుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వహయాంలో వ్యవస్థలను నిర్వీర్యం చేసి అరాచకాలను సృష్టించారని దుయ్యపట్టారు.

## నీటిసంఘం అధ్యక్షులు పిల్లిమిట్లకు నివాళులర్పించిన ఎమ్మెల్యే



**కావలి, మే8 ప్రభాతవార్త** మద్దూరుపాడు చెరువునీటిసంఘం అధ్యక్షులు పిల్లిమెట్ల వెంకటేశ్వర్లు ఉత్తరక్రియల్లో కావలి ఎమ్మెల్యే గురువారం పాల్గొన్నారు. వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యే వెంట టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి లీగల్‌సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, కొండ వెంకటరావు, అలహర్, మద్దూరుపాడు మాజీ సర్పంచ్ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకానికి మార్గదర్శకాలు విడుదల



**సైదాపురం, మే 8, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం 2025-26సంవత్సరానికి గాను రైతుల కొరకు అన్నదాత సుఖీభవ పథకానికి మార్గదర్శకాలు విడుదల చేయడం జరిగిందని మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి ఒక రైతు కుటుంబానికి 14వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.6వేలు చొప్పున సాగు ఖర్చులకు గాను మొత్తం రూ.20వేలు రైతులకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రైతు సేవా కేంద్రంలో దీనికి సంబంధించిన డేటా వెర్ఫికేషన్ 20.05.2025 వరకు ఆన్‌లైన్‌లో అన్నదాత సుఖీభవ పోర్టల్‌లో రైతు సేవా కేంద్రం సహాయకులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. మండలంలో అన్నదాన సుఖీభవ పోర్టల్‌లో 9442 మంది రైతుల ఉన్నారు. వారి జాబితాను పరిశీలించి గ్రామ వ్యవసాయ సహాయకులు వారికి తగు సూచనలు అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులై రూ.10వేలు దాటిన పెన్షన్ దారులు, రాజ్యసభ ప్రజాప్రతినిధులను అనర్హులుగా గుర్తించడం జరుగుతుందని అన్నారు.

## ఉదయగిరి ఇన్‌ఛార్జీ ఏపీవోగా కేటి ఉమా మహేష్ బాధ్యతలు స్వీకరణ



**ఉదయగిరి, మే 8, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరి ఉపాధి హామీ పథకంలో ఇన్‌ఛార్జీ ఏపీవోగా కేటి ఉమా మహేష్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఏపీవోగా పని చేస్తున్న శ్రీనివాసరావును సస్పెన్షన్ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కలిగిరి మండల ఉపాధి ఏపీవోగా పని చేస్తున్న ఉమామహేష్ ఉదయగిరి ఇన్‌ఛార్జీ ఏపీవోగా బదిలీ చేస్తూ సంబంధిత జిల్లా శాఖ అధికారులు ఉత్తర్వులు అనంతరం స్త్రీ శక్తి భవన్లో మండల ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశమయ్యారు.

## నేడు రాయితి పైన వ్యవసాయ పరికరాలు పంపిణి

**బిట్రగుంట మే 8ప్రభాతవార్త** బోగోలు మండలంలోని రైతులకు రాయితీ పైన వ్యవసాయపరికరాలు శుక్రవారం పంపిణి చేస్తున్నట్లు మండల వ్యవసాయశాఖధికారిణి విజయలక్ష్మి తెలిపారు. కావున రైతులు సకాలంలో హాజరై సబ్సిడీ పైన అందజేసే పరికరాలు పొందేందుకు మండల కార్యాలయం కు హాజరు కావలసినదిగా కోరారు.

## వైసిపి నేతలు తనపై చేసిన ఆరోపణలు అవాస్తవం..!

### సవాల్ స్వీకరించలేక చేతులెత్తేసిన వైసిపి నేతలు

### కలుగోళ శాంభవి ఆలయంలో తడిబట్టలతో ప్రమాణం చేసిన తిరవీధి



**కావలి, మే 8 ప్రభాతవార్త** వైసిపి నేతలు తనపై చేసిన ఆరోపణలు అవాస్తవమని, తాను చేసిన సవాల్‌ను స్వీకరించలేక చేతులెత్తేసిన ఫేక్ వైసిపిపార్టీ బ్యాచ్ అంటూ మాజీ ఎఎంసి డైరక్టర్, ప్రముఖ వ్యాపారి తిరివీధి ప్రసాద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అమృతపథకం పైలాన్ ధ్వంసంలో తనకు ఎటువంటి సంబంధంలేదని కావలి కలుగోళశాంభవి ఆలయంలో గురువారం తడిబట్టలతో చేతిలో కర్పూరం వెలిగించి తిరివీధి ప్రసాద్ ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 2 రోజులక్రితం వైసిపి నేతలు మీడియా సమావేశం నిర్వహించి అమృతపథకం పైలాన్‌ను ధ్వసం చేసినవారిలో తిరివీధి ప్రసాద్ ఉన్నారని ఆరోపణలు చేశారన్నారు. దీంతో తాను వైసిపి నేతలకు బహిరంగ సవాల్ విసిరానన్నారు. కావలి కలుగోళశాంభవి ఆలయంలో ప్రమాణం చేద్దామని వైసిపి నేతలకు సవాల్ చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఈ రోజు ఉదయం 10:40 గంటలకు అమ్మవారి ఆలయానికి చేరుకుని స్నానంచేసి తడిబట్టలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించానన్నారు. చేతిలో కర్పూరం పెట్టుకుని అమృతపథకం పైలాన్ ధ్వంసంలో తనకెటువంటి సంబంధంలేదని తిరివీధి ప్రమాణం చేశారు. దాదాపు ఒకటిన్నర గంటపాటు దేవస్థానంలో వైసిపి నేతలరాకకోసం ఎదురుచూడడం జరిగిందన్నారు. వారు రాకపోవడంతో వైసిపి నేతలు చేసిన ఆరోపణలు అవాస్తవాలని తేలిపోయిందన్నారు. దీంతో వైసిపి నేతలకు గాలిపోయిందన్నారు. సవాల్ స్వీకరించలేక చేతులెత్తేసిన ఫేక్ వైసిపిపార్టీ బ్యాచ్ అంటూ ఆయన విమర్శలు గుప్పించారు. వాస్తవాలు తెలియకుండా మాట్లాడడం మంచి పద్దతి కాదన్నారు. ప్రమాణం చేద్దాం రమ్మంటే వైసిపి నేతలు రాకపోవడం వారి డొల్లతనం బయటపడిందన్నారు. కలుగోళశాంభవి ఆలయ ప్రాంగణానికి వైసిపినేతల రాకకోసం కొంతసేపు తిరివీధి నిరీక్షించారు. ఆయన వెంట అభిమానులు పాల్గొన్నారు. టిడిపి నేత తిరివీధి ప్రసాద్ తడిబట్టల ప్రమాణం కావలిలో సంచలనం సృష్టించింది.

## మానవత్వాన్ని మరోసారి చాటిచెప్పిన ఎమ్మెల్యే



**కావలి, మే8 ప్రభాతవార్త** కావలి పట్టణం మాగుంట పార్వతమ్మ ట్రంకురోడ్డుపై రక్తపు మడుగులో అపస్మారకస్థితిలో పడిఉన్న వృద్ధ మహిళను చూసిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంటనే కారుదిగి ఆ మహిళను పరిశీలించారు. ఈ సంఘటన గురువారం జరిగింది. వెంటనే ఆటోను పిలిపించి హాస్పిటల్‌కు పంపి ఎమ్మెల్యే దగుమాటి మరోసారి మానవత్వాన్ని నిరూపించుకున్నారు. ఎమ్మెల్యే స్పందించి వైద్యశాలకు పంపడంతో ఆ వృద్ధమహిళకు ప్రాణాపాయంతప్పింది. గతంలో కూడా ఆయన కారులో వెళుతూ రోడ్డుపై జరిగిన యాక్సిడెంట్‌ను గమనించి కారు దిగి క్షతగాత్రులకు సేవలందించి అందరి ప్రశంసలు అందుకోవడం తెలిసిందే.

## మధుసూధన్‌కు నివాళులర్పించిన కావలి ఎమ్మెల్యే



**కావలి, మే8 ప్రభాతవార్త** పహల్గామ్ ఉగ్రదాడిలో అశువులబాసిన కావలి పట్టణానికి చెందిన సోమిశెట్టి మధుసూ ధన్ రావుకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి నివాళులర్పించారు. మధుసూధన్ ఉత్తరక్రియల కార్యక్రమం కావలి పట్టణ ఎవియస్ కళ్యాణ మండపంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని చిత్రప టానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మధుసూదన్ నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్‌సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, టిడిపినేతలు నున్నా మురళి, అల్‌హర్, జనసేన నేత సమ్మన వెంకటసుబ్బయ్య, వైసిపి వాణిజ్యవిభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి అమరా వేదగిరి సుబ్బరాయుడుగుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలు మరింత వేగవంతం చేయాలి : ఎంపీడీఓ



**సైదాపురం, మే 8, ప్రభాతవార్త** మండలంలో జరుగుతున్న వివిధ రకా లైనమనమిత్ర,హెచ్ఎస్,డెత్ మార్క్‌డ్ సిటిజన్ ఆడిట్ రిఫోర్ట్, చిల్డ్రన్ విత్‌ౌట్ బర్త్ సర్టిఫికేట్, చిల్డ్రన్ విత్‌ౌట్ ఆధార్ తదితర సర్వేలు మరింత వేగవంతం చేయాలని ఎంపీడీఓ పురుషొత్తం శివకు మార్ తెలిపారు. స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న సర్వేలు, సర్వేలపై మరింత ప్రగతి చూపి వీలైనంత త్వరగా క్లోజ్ చేయాలని తెలిపారు. చిల్డ్రన్స్‌కు బర్త్ సర్టిఫికేట్ జారీ చేయుట, ఆధార్ కార్డులు చేయించాలని తెలిపారు. దీనికి సంబంధించి శుక్రవారం చాగణం సచివాలయంలో ఆధార్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, అవసరమైన వారు ఆధార్ సర్టిఫికేట్ చేయించుకోవాలని తెలిపారు. అలాగే ఈనెల 11వ తేదీన కలిచేడులో స్పెషల్ ఆధార్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు



**సైదాపురం, మే 8, ప్రభాతవార్త** మండలంలో ఎవరైనా అక్రమంగా అటవీప్రాంతంలోకి ప్రవేశించి వన్యప్రాణులను వేటాడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నెల్లూరు ఫారెస్ట్ రేంజర్ ఎస్. మాల్యాద్రి హెచ్చరించారు. మండల కేంద్రమైన సైదాపురంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ నర్సరీని గురువారం ఆయన తనిఖీ చేశారు. నర్సరీ నందు మొక్కల పెరుగుదలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి పలు సూచనలు అందించారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద సుమారు 50వేల మొక్కలను పెంచడం జరుగుతుందని అన్నారు. అలాగే సైదాపురం ఫారెస్ట్ నందు జరుగుతున్న కందకపు పనులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అటవీ జంతువులను వేటాడి చంపితే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వన్యప్రాణులు నీటి కొరకు గ్రామానికి వచ్చిన యెడల వాటిని సంరక్షించి అటవీ అధికారులకు తెలియజేయాలని తెలిపారు. ముఖ్యంగా ఎవరైనా అటవీ భూముల్లోకి ప్రవేశించి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు, బీట్ ఆఫీసర్ రవిశేఖర్ తదితరులు ఉన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్‌లు తప్పనిసరి : తహసిల్దార్



**కొడవలూరు, మే 8, ప్రభాతవార్త :** మండల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం నూతన, తప్పిదాలు ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడంలో నిర్ణయం తీసుకుందని తహసిల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ప్రతి ఒక్కరు రేషన్ కార్డుల నమోదు, ఏమైనా సమస్యలు ఉన్న, గ్రామ విఆర్ఓలను సంప్రదించి రేషన్ కార్డు నమోదు పత్రాలు అందజేయాలి తద్వారా పరిశీలన చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## కావలి రైల్వేస్టేషన్‌లో పటిష్టమైన నిఘా చేపట్టిన జిఆర్‌పియస్ పోలీసులు డ్రోన్ కెమేరాతో నిఘా





**కావలి, మే8 ప్రభాతవార్త** ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో రైల్వే ఆస్తులను సంరక్షించుకోవాలని గుంతకల్ రైల్వే ఎస్పీ, నెల్లూరు జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు డ్రోన్ కెమేరా విజువల్స్‌తో జిఆర్‌పియస్ పోలీసులు పటిష్టమైన నిఘాను ఏర్పాటుచేశారు. కావలి రైల్వేస్టేషన్‌ను డ్రోన్ కెమేరాతో నిఘాను పటిష్టం చేసినట్లు జిఆర్‌పి ఎస్ఐ రమాదేవి గురువారం తెలిపారు. రైల్వే ఆస్తులను సంరక్షించుకునేందుకు నిఘాను ముమ్మరం చేసినట్లు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వేమిరెడ్డి వియభాస్కర్‌రెడ్డి



**నెల్లూరు, మే 8, ప్రభాతవార్త-వైద్యం** కొప్పవరపు చంద్రశేఖర్, రేష్మ దంపతుల కుమార్తె హారిక, సోమిశెట్టి రమేష్‌బాబు- వాణి దంపతుల కుమారుడు డాక్టర్ వెంకట సాయి తరుణ్ కు మార్‌లవివాహ మహోత్సవానికి వేమిరెడ్డివిజయభాస్కర్‌రెడ్డి హాజర య్యారు. గురువారం నగరంలోని స్థానిక మైపాడు గేట్ సెంటర్ నందు గల కేపీ ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన ఈ వివాహ వేడుకలకు పలువురు నగర ప్రముఖులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి వధూవరులను ఆశీర్వదించి వారి వైవాహిక జీవితం ఆనందమయం కావానలి, నిండు నూరేళ్ల ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## వైభవంగా ధ్వజారోహణం





**కోవూరు, మే 8 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా వైశాఖ శుద్ధ ఏకాదశి పర్వదినం సందర్భంగా గురువారం ప్రాతఃకాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతా చార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ధ్వజారోహణ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధ లతో నిర్వహించారు. ఈ కార్యక్ర మా నికి ఉభయకర్తలుగా మాజీ దేవస్థానం చైర్మన్ పోలుదాసు వెంకటేశ్వర్లు వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు రాఘవా చార్యులు,నాగరాజాచార్యులు దేవ స్థాన పునఃనిర్మాణ దాత కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ దంపతులు జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, లక్ష్మి, భక్తులు ఉన్నారు.

## భారీస్థాయిలో మజ్జిగ పంపిణీ



**కోవూరు, మే 8 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయిబాబా మందిరం పరిధిలో ప్రతి గురువారం మజ్జిగను పంపిణీ చేయ డం జరుగుతుంది. ఈ మేరకు గురువారం ఆ చలివేంద్రంలో రామకృష్ణారెడ్డి- మాధురిలత దంపతులు ప్రత్యేకంగా అధిక సంఖ్యలో మజ్జిగతీసుకువచ్చి ఈ ప్రాంతంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పం పిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పచ్చిపాల సుజాత, ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి, భక్తులు ఉన్నారు.

## వైభవంగా శేషవాహనం



**కోవూరు, మే 8 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వా మి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారు శేషవాహనంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలం కించారు. ఈ సందర్భంగా స్వామివారి శేషవాహనంపై కోవూరు పురవీధుల్లో ఊరేగారు. ఈ కార్యక్ర మానికి ఉభయకర్తలుగా కోవూరు గౌడ సంఘం వారు వ్యవహరించారు ఈ కార్యక్రమంలో ఆలయ రుత్వికులు శ్రీకాంతాచార్యులు, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, భక్తులు ఉన్నారు.

## ప్రాథమిక దశ నుంచి యోగాసనాలపై దృష్టి పెట్టాలి



**కోవూరు, మే 8 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుం చి యోగాసనాలపై దృష్టి పెట్ట డం వలన వారికి అనేక ఉపయోగాలు ఉన్నాయని ఉపాధ్యా యుడు రంగారెడ్డి, తెలిపారు. కోవూరులోని శాఖా గ్రంథాల యంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గురువారం విద్యా ర్థులకు యోగాసనాలు, వాటి వలన ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి రావడమే కాకుండా వారి మేదస్సు మరింత పదును పడుతుందన్నారు. ఈ సందర్భంగా యోగాసనాలు ఏ విధంగా వేయాలో వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ బాండాగారి వై. సురేంద్రరెడ్డి, రిటైర్డ్ ఉద్యోగులు ఏ. సుబ్బారావు, ఉన్నారు.

## శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థాన నూతన శిఖ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న సోమిరెడ్డి





**నెల్లూరు, మే 8, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ మండలం అల్లీపురం ఎస్సీ కాలనీలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానంలో కనులపండువగా నూతన శిఖర ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవం జరిగింది. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. శిఖ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగస్వాములైన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సొంతూరిలో నేను పుట్టిపెరిన మా వాళ్ల మధ్య చెన్నకేశవస్వామి దేవస్థానం ఉత్సవంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని సోమిరెడ్డి పేర్కొన్నారు. శ్రీ చెన్నకేశవస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.

## బర్మాషల్ గుంట నిరుపేద దళిత ముస్లింలకు అండగా -ఆర్ పి ఐ పార్టీ

**నెల్లూరు కార్పొరేషన్,మే 8 ప్రభాతవార్త:** నెల్లూరు సిటీ రంగనాయకుల పేట రైల్వేగేట్ సమీపం రైల్వే స్థలాలలో నివాసం ఉన్నవారికి నష్టపరిహారం,పునరావాసం కల్పించకుండా తొలగిస్తామని చెప్పడం అన్యాయమని ఆర్. పి.ఐ పార్టీ నెల్లూరుజిల్లా అధ్యక్షులు ఎస్ కే మాబు అన్నారు. గురువారం బర్మాషల్ గుంట వీధిలో పర్యటించి నిరుపేదలను బాధితులను పరామర్శించిన ఆర్ పి ఐ జిల్లా నాయకులు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎస్ కే మాబు మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఏ ప్రభుత్వ స్థలంలో నివాసం ఉన్నప్పటికీ వారికి నష్టపరిహారం,పునరావాసం కల్పించకుండా ఇల్లు తొలగించకూడదని , అలా కాకుండా తొలగిస్తే ప్రభుత్వ అధికారులపై న్యాయ పోరాటం చేస్తామని చెప్పారు.ఈ ప్రాంతాల్లో నిరుపేద దళితులు ముస్లింలు 100 సంవత్సరాలకు పైగా నివాసం ఉన్నారని వివరించారు. వారిని దౌర్జన్యంగా తొలగిస్తామంటే ఆర్ పి ఐ పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. రంగనాయకులపేట రైలు వీధి ప్రాంతంలో సుమారు గత 100 సంవత్సరాలకు పైగా నివాసం ఉన్న నిరుపేదల వద్దకు వందలాది మంది పోలీసులు రైల్వే అధికారులు దౌర్జన్యంగా వచ్చి ఇల్లు తొలగిస్తామని చెప్పడం ఎంతవరకు కరెక్ట్ అన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఏ ప్రభుత్వ స్థలంలో నివాసం ఉన్నప్పటికీ వారికి నష్టపరిహారం పునరావాసం కల్పించకుండా ఇల్లు తొలగించకూడదని తెలిపారు. రైల్వే స్థలాలలో నివాసం ఉన్న బాధితులు అందరికీ పూర్తిస్థాయి విచారణ జరిపి ఒక్కో కుటుంబానికి 5 లక్షల నష్టపరిహారం ఇచ్చి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ ప్రాంతంలో అత్యంత నిరుపేదలుగా ఉన్నముస్లిం దళితులు నివాసముంటు న్నారన్నారు. బీడీ పని,చిన్నచిన్న కూలి పనులు చేసుకుని జీవనం సాగించేవారనిపేర్కొన్నారు.బలహీనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఆర్ పి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టపు రంగారావు జిల్లా ఉపాధ్యక్షులు బత్తల మధుసూదన్. దుంపల సుబ్బారావు. ప్రచార కార్యదర్శి ఉప్పల మాలకొండయ్య. సీనియర్ సిటిజెన్ కన్వీనర్ నిమ్మల సుబ్బయ్య.వజ్జా సుధాకర నాయకులు పాల్గొన్నారు

## జడ్పీ లో పదోన్నతులు కల్పించండి



**నెల్లూరు కలెక్టరేట్, మే 8, ప్రభా త వార్త** జిల్లా ప్రజాపరిషత్ యాజ మాన్య పరిధిలో పనిచేస్తున్న జిల్లా పరిషత్ మండల పరిషత్ ఇంజనీరింగ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న పంచాయతీరాజ్ ఉద్యోగులు ఖాళీగా ఉన్న పోస్టులను పదోన్నతులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్కాకుల పెంచలయ్య వి. దేవ ప్రసన్న కుమార్, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జడ్పీ సీఈవో ఎం విద్యారమ, జెడ్పి డిప్యూటీ సీఈవో జై మోహన్ రావు దృష్టికి పలు సమస్యలు పై చర్చించారు. వాటిలో ప్రధానంగా పదోన్నతులు కల్పించాలి వారు కోరారు.

## అరుణమ్మ ఆధ్వర్యంలో జడ్‌పీలో కారుణ్య నియామకాలు



**నెల్లూరు కలెక్టరేట్, మే 8, ప్రభాతవార్త** జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో కారుణ్య నియామకాలు కిందా వెంకట రమణను మండల ప్రజా పరిషత్ బాలయపల్లి, దాస్‌ను మండల ప్రజా పరిషత్ తడ, వెంకట సాయి చరణ్‌తేజ మండల ప్రజా పరిషత్ తోట పల్లి గూడూరు కు ఆఫీస్ సబార్డినేట్‌గా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా ప్రజా పరిషత్ సీఈవో మోహన్ రావు తో కలిసి ఉత్తర్వులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ చైర్ పర్సన్ అయినా తర్వాత సెప్టెంబర్ 2021 నుండి ఇప్పటివరకు జిల్లా పరిషత్ యాజమాన్య పరిధిలో 76 కారుణ్య నియామకాలు, 107 పదోన్నతులు కల్పించడం జరిగింది. ఇప్పటివరకు ఖాళీ ఉన్న పోస్టులను త్వరితగతిన భర్తీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగవ తరగతి ఉద్యోగుల రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు కే భీమిరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మాభాష, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఈఓ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



**వింజమూరు, మే 8, ప్రభాతవార్త** వింజమూరు మండల విద్యాశాఖ కార్యాలయంను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గురువారం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఎంఈఓ మధుసూదన్‌రెడ్డి విద్యార్థులకు సంబంధించిన కిట్లను ఎక్కడ జాగ్రత్త చేస్తున్నారు, కార్యాలయంలో ఎంత మంది పని చేస్తున్నారు, ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం చాలా బాగుందని మెచ్చుకున్నారు. కార్యాలయపు సిబ్బంది యన్నం మౌనికరెడ్డి, మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, ఇతర టీడీపీ నాయకులు, మండల విద్యాశాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## రిసర్వే పూర్తి అయితే రెవిన్యూ సమస్యలు పరిష్కారం - జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్



**చేజర్ల మే 8 ప్రభాతవార్త** రైతులకు సంబందించిన భూములపై రీసర్వే పారదర్శకంగా పూర్తి చేస్తే గ్రామాలలో రెవిన్యూ సమస్యలు పరిష్కారం అవుతా యని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ తెలిపారు.ఈ సందర్బంగా గురువారం మండలంలోని నెన్నూరు గ్రామ పంచాయితీలో నిర్వహిస్తున్న రీసర్వేను ఆకస్మికంగా ఆత్మకూరు రెవిన్యూ డివిజనల్ అధికారి పావనీతో కలిసి పరిశీలించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతు గ్రామాలలో మొదటగా ప్రభుత్వ భూములను పారదర్శకంగా గుర్తించాలని అన్నారు.అలాగే ఇప్పటికి రీ సర్వే పూర్తి అయిన సమస్యలను పరిగణలోకి తీసుకొని మరింత జాగ్రత్తగా రీ సర్వే చేపట్టాలని అన్నారు.రీసర్వే పారదర్శకంగా గ్రామాలలో నిర్వహిస్తే రెవిన్యూ సమస్యలు పరిష్కారం అయి రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. అదే విధంగా రెవిన్యూ రికార్డులను డిజిటలైజేషన్ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. 2 వ విడత జరిగే రీ సర్వే ఎలాంటి లోటుపాటు లేకుండా పారదర్శకంగా జరగాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమంలో తహసిల్దారు బి.మురళీ,గ్రామ సర్వేయర్ సురేష్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## మా ఎంఎల్‌ఏ, ఎంపిలకు ఎక్కడుకు వెళ్ళినా బ్రహ్మారధం పడతారు



**బుచ్చి మే 8 ప్రభాతవార్త** మా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఎక్కడ వెళ్ళినా బ్రహ్మ రథం పడతారని టిడిపి టౌన్ అధ్యక్షులు ఎం.వి శేషయ్య స్పష్టం చేశారు.పార్టీ కార్యాల యంలో జరిగిన విలేఖర్ల సమా వేశంలో వారు మాట్లాడుతు గత నాలుగు రోజుల క్రితం వైసిపి నాయకులు నల్లపరెడ్డి ప్రసన్నకు మా ర్‌రెడ్డి మా ఎంపిని,మా ఎమ్మెల్యేకి పోలినాయుడు చెరువు కి వస్తే మేము అండగా ఉంటామని చెప్పడం హా స్యస్పదంగా వుందని అన్నారు. ఆమెకు ఎంత మెజార్టీ వచ్చేందో ఒక్కసారి గుర్తు చేసుకోవాలని అన్నారు. అ నంతరం రైతు సంఘం అధ్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి , ఏటూరు శివరామకృష్ణారెడ్డి మాట్లాడుతు మా ఎమ్మెల్యే బయపడే వ్యక్తి కాదని అన్నారు.ఆమె ఇటీవల లేనందు వల్ల రాలేకపోయిందని ,ఆమె తప్పకుండా వస్తుందని అన్నారు. అనంతరం తెలుగుదేశం నాయకులు నీటి సంఘం అధ్యక్షులు బత్తల హరికృష్ణా మా ట్లాడుతు కోవూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడుతు మా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్పందించి పోలీసులకు నిష్పక్షపాతంగా విచారణ చేయమన్నారని మీరు అభి నందించారు.దానికి మాకు కూడా సంతోషమే అన్నారు. హత్యకు గురైన వారు. హత్య చేసినవారు ఇద్దరు వైసిపి వారేనని అన్నారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారు పేరు అని ఆయన పేర్కున్నారు. 2011 నుండి ఇరువర్గాల మధ్య ఘర్షణలు వున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఇద్దరు మా ఎమ్మెల్యే,మా ఎంపి అనడం విచిత్రంగా ఉంది.మాజీ ఎమ్మెల్యే ఆయన అనుచరులు మా పార్టీలోకి వస్తారేమోనన్న సందేహం కలుగుతుందని ఆయన ఎద్దేవ చేశారు. ఈకార్యక్ర మంలో టిడిపినాయకులు దొడ్ల కోదండరామిరెడ్డి, లఘంతోటి మస్తానయ్య, తాళ్ళ నరసింహస్వామి, టిడిపినాయకులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ కాలనీ వాసులకు శాశ్వత పట్టాలు

### - 40 ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపిన మంత్రి నారాయణ



**నెల్లూరు, మే 8, ప్రభాతవార్త – వైద్యం** 40 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ది శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శాశ్వత పరిష్కారం చూపారు. గత ప్రభుత్వం ఇచ్చిన దొంగ పట్టాలతో మోసపోయిన వారికి శాశ్వత పట్టాలు ఇప్పించేందుకు మంత్రి చేసిన భగీరథ ప్రయత్నం ఫలించి క్యాబినెట్ ఆమోద ముద్ర పడింది. దాంతో నెల్లూరు సిటీలోని భగత్ సింగ్ కాలనీలో 1400 కుటుంబాల్లో వెలుగులు నిండనున్నాయి. నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 54వ డివిజన్ భగత్ సింగ్ కాలనీ వాసులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. పెన్నా నదీ తీరాన ఉన్న నివాసాలన్నంటికి శాశ్వత ఇల్లు పట్టాలు ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. త్వరలోనే 1400 కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా పట్టాలు అందుకోబోతున్నారు. వైఎస్సార్‌సీపీ ఇచ్చిన దొంగ పట్టాలతో మోసపోయామని ఎన్నికల ప్రచారానికి వెళ్లిన టీడీపీ అభ్యర్థి నారాయణకు స్థానికులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. అధికారంలోకి రాగానే అన్ని శాఖల అధికారులను సమన్వయ పరిచి పరిష్కరిస్తానని నారాయణ హామీ ఇచ్చారు. సమస్య రెండు శాఖలతో ముడిపడి ఉండటంతో ఇరిగేషన్, రెవెన్యూ శాఖల మంత్రులతో పలు దఫాలు చర్చించారు. సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి గ్రీన్ సిగ్నల్ ఇప్పించారు. క్యాబినెట్‌లో ఆమోదముద్ర పడేలా చేశారు. విషయం తెలుసుకున్న భగత్ సింగ్ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. మాట నిలబెట్టుకున్న మంత్రి నారాయణకు జన్మజన్మలు రుణపడి ఉంటారంటున్నారు. భగత్ సింగ్ కాలనీ వాసులకు ఈ రోజు ఒక పండుగ రోజు అని మంత్రి చెప్పారు. ప్రభుత్వాలు మారినా సమస్య పరిష్కరించకుండా నేతలు కాలక్షేపం చేశారన్నారు. గత ప్రభుత్వం దొంగ పట్టాలు ఇచ్చి పేదలను మోసం చేసిందని ఆరోపించారు. సీఎం చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయంతో 1400 మంది పేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నిండనున్నాయన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ పేదల పక్షాన ఉంటుందన్నారు. మాటల ప్రభుత్వానికి చేతల ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసానికి ఇదే ఒక నిదర్శనమని మంత్రి నారాయణ అన్నారు.